www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
05.04.2024
సంపుటి:2 సంచిక: 175

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక


# ఉప్పల్ స్టేడియానికి కరెంట్ కట్

- బిల్లులు చెల్లించలేదని కారణం
- 15 రోజుల క్రితమే నోటీసులు
- నేడు హైదరాబాద్, చెన్నై మ్యాచ్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
విద్యుత్ బకాయిలు చెల్లించలేదనే కారణంతో ఉప్పల్ స్టేడియానికి విద్యుత్ సరఫరాను ఆ శాఖ అధికారులు నిలిపివేశారు. దీంతో పాటు ఉప్పల్ స్టేడియం నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. కాగా రేపు ఉప్పల్ మిగతా 2లో

# కవిత బెయిల్ పిటిషన్ పై తీర్పు రిజర్వ్



- కుమారుడి పరీక్షల దృష్ట్యా బెయిల్ మంజూరు చేయాలని కోరిన కవిత
- బెయిల్ ఇవ్వొద్దంటూ వాదించిన ఈడీ
- అప్రూవర్ గా మారిన వ్యక్తిని బెదిరించారంటూ ఆరోపణ




**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**
ఢిల్లీ మద్యం కేసులో అరెస్ట్ అయి ప్రస్తుతం తిహాడ్ జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై రౌజ్ అవెన్యూ కోర్టులో వాదనలు ముగిశాయి. ఈడీ దాఖలు చేసిన కౌంటరుపై కవిత తరఫు న్యాయవాదులు రిజాయిండర్ దాఖలు చేశారు. కుమారుడి పరీక్షల దృష్ట్యా మధ్యంతర బెయిల్ ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. కవిత తరఫున మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై సీనియర్ న్యాయవాది అభిషేక్ మనూ సింఘ్వీ కోర్టులో వాదనలు వినిపించారు.

## అప్రూవర్‌గా మారిన వ్యక్తిని కవిత బెదిరించారు: ఈడీ

బెయిల్ ఇస్తే ఆధారాలు, సాక్షులను ప్రభావితం చేస్తారని ఈడీ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. " కవితకు వ్యతిరేకంగా చాలా ఆధారాలు ఉన్నాయి. దిల్లీ మద్యం కుంభకోణానికి కవితే ప్రణాళిక రచించారు. ఆమె తన ఫోన్ డేటాను డిలీట్ చేశారు. దర్యాప్తులో అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదు. పది ఫోన్లు ఇచ్చినా అన్నీ ఫార్మాట్ చేసే ఇచ్చారు. నోటీసులు ఇచ్చిన తర్వాత 4 ఫోన్లను కవిత ఫార్మాట్ చేశారు. నిందితులు వందల డిజిటల్ డివైజ్‌లను ధ్వంసం చేశారు. అప్రూవర్‌గా మారిన వ్యక్తిని కవిత బెదిరించారు. తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పవద్దని బెదిరించారు. ఆమె చిన్న కుమారుడు ఒంటరి కాదు. సోదరుడు, కుటుంబ సభ్యులు తోడుగా ఉన్నారు. కుమారుడి పరీక్షల కోసం మధ్యంతర బెయిల్ అడిగారు. కొన్ని పరీక్షలు ఇప్పటికే పూర్తయ్యాయి" అని ఈడీ తెలిపింది. వాదనల అనంతరం రౌజ్ అవెన్యూ కోర్టు తీర్పును రిజర్వు చేసింది. సోమవారం తీర్పు వెలువరించనున్నట్టు న్యాయమూర్తి తెలిపారు. ఏప్రిల్ 20న రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై వాదనలు వింటామని కోర్టు తెలిపింది.

# తొలిసారి పెద్దల సభకు సోనియా

- ఇంతకాలం నేరుగా ప్రత్యక్ష రాజకీయాల్లోనే..
- ఎంపీగా ప్రమాణం చేసిన సోనియా
- మరో 12 మంది సైతం



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**
ఇన్నాళ్లూ ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఈ సారి లోక్‌సభ ఎన్నికల పోటీ నుంచి తప్పుకున్న విషయం తెలిసిందే. వయసు రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఇప్పుడు ఆమె తొలిసారిగా పెద్దల సభకు ప్రాతినిధ్యం వహించబోతున్నారు. ఇందులో భాగంగానే ఇవాళ రాజ్యసభ సభ్యురాలిగా ప్రమాణం చేశారు. ఉప రాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ గురువారం ఉదయం సోనియాతో రాజ్యసభ ఎంపీ గా ప్రమాణ స్వీకారం చేయించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ రాజ్యసభ పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో సోనియా పోటీ చేశారు. నిన్నటితో మన్మోహన్ పదవీకాలం ముగిసింది. రాజస్థాన్ నుంచి సోనియా పెద్దల సభకు ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. దీంతో ఇవాళ ఉదయం సోనియా గాంధీ రాజ్యసభ సభ్యురాలిగా ప్రమాణం చేశారు. సోనియాతో పాటు రాజ్యసభకు ఎన్నికైన 12 మంది ఈరోజు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కూడా ఉన్నారు.



## మానవత్వం చాటుకున్న మంత్రి కోమటిరెడ్డి

- భర్త చనిపోయిన ఇల్లాలిని ఆదుకున్న కోమటిరెడ్డి
- ఆర్థిక సాయం అందజేత

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
మంత్రి కోమటిరెడ్డి మానవత్వం చాటుకున్నారు. ఓ మహిళను ఆదుకున్నాడు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం

## తుక్కుగూడ సభ ఏర్పాట్లను పరిశీలించిన సీఎం

- రేపే తుక్కుగూడ సభ
- హాజరుకానున్న కాంగ్రెస్ అగ్రనేతలు
- మేనిఫెస్టో విడుదల చేసే అవకాశం



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
లోక్‌సభ ఎన్నికల ప్రచారం ప్రారంభించేందుకు కాంగ్రెస్ సిద్ధమైంది. ఏప్రిల్ 6న తుక్కుగూడ వేదికగా ప్రచార శంఖం పూరించనుంది. 'జన జాతర' పేరుతో నిర్వహించనున్న ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ సహా పలువురు ముఖ్య నేతలు హాజరుకానున్నారు. ఈ క్రమంలో తుక్కుగూడ సభపై మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సీఎం రేవంత్.. సభా ప్రాంగణానికి వెళ్లి ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. తెలంగాణ గడ్డపై ప్రకటించే కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో భారతావని దశ దిశ మార్చనుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.

## నేడు బీజేపీ రైతు సత్యాగ్రహం

వివరాలు 2లో

## ఎంపీ నవనీత్ కౌర్‌కు ఊరట

ఎల్లప్పుడూ న్యాయమే గెలుస్తుంది

వివరాలు 2లో

## కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ భేటీ వాయిదా

వివరాలు 2లో

## దేశం కీలక దశలో ఉంది

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ట్వీట్



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**
ప్రస్తుతం దేశం కీలక దశలో ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. దేశాన్ని నిర్మించే వారికి.. నాశనం చేసేవారికి మధ్య ఉన్న వ్యత్యాసం ప్రతి వర్గం గుర్తించాలన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ట్విట్టర్లో ట్వీట్ చేశారు. 'కాంగ్రెస్, ఇండియా అంటే.. యువతకు ఉద్యోగావకాశాలు, రైతులకు ఎంఎస్పీ (మినిమమ్ సపోర్ట్ ప్రైస్) హామీ, ప్రతి పేద మహిళ లక్షాధికారి కావడం, కార్మికులకు రోజుకు కనీసం రూ. 400, కులగణన, ఆర్థిక సర్వే మాత్రమే కాకుండా సురక్షితమైన రాజ్యాంగం,పౌరుల హక్కులు'అని ఆయన వివరించారు. బీజేపీ అంటే.. నిరుద్యోగం, రైతులకు అప్పుల భారం, మహిళలకు రక్షణ లేకుండా పోవడం, నిస్సహాయ కార్మికులు, వెనుకబడిన వర్గాల పట్ల వివక్ష, దోపిడీ మాత్రమే కాకుండా నియంతృత్వం, మోసపూరిత ప్రజాస్వామ్యం అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. 'మీ భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది, ఆలోచించండి, అర్థం చేసుకోండి, సరైన నిర్ణయం తీసుకోండి'అని రాహుల్ గాంధీ అన్నారు.

# నేతన్నలపై కక్ష ఎందుకు?

- మేం పదేండ్లపాటూ చేతినిండా పని కల్పించాం
- నేతన్నలకు ఆర్డర్లు ఎందుకు ఆపారు?
- గత ప్రభుత్వంపై దుగ్ధతో పొట్ట కొడతారా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
రాష్ట్రంలోని నేతన్నలపై కాంగ్రెస్ సర్కార్ కక్ష కట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఆదుకోరా..! కార్మికులు రోడ్డున పడ్డా కనకరించరా..? అని కేటీఆర్ అడిగారు. ఈ పదేండ్లలో నేతన్నలకు చేతి నిండా పని కల్పిస్తే.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సమైక్య రాష్ట్రంలో నాటి సంక్షోభం నెలకొందని ఆయన పేర్కొన్నారు. నేతన్నలకు ఆర్డర్లు ఆపడం సరికాదన్నారు. బీఆర్ఎస్ హయాంలో మాదిరే నేతన్నలకు చేతి నిండా పని కల్పించాలని కోరారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వడంతోపాటు ఎన్నికల కోడ్ వల్ల ఆపిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి అని డిమాండ్ చేశారు. చేనేత మిత్రా వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని కేటీఆర్ తెలిపారు. ప్రస్తుతం అందుతున్న అన్నీ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేయాలి. అవసరమైతే మరింత సాయం చేసి ఆదుకోవాలన్నారు. కేవలం గత ప్రభుత్వంపై దుగ్ధతో నేతన్నల పొట్ట కొట్టడం సరైంది కాదు. రైతన్న మిగతా 2లో

# ఫోన్ ట్యాపింగ్ దోషులను కఠినంగా శిక్షించాలి

- ఎన్నికల కమిషన్ సుమోటోగా తీసుకోవాలి
- ఫోన్ ట్యాపింగ్ కేసు ఆషామాషీ కాదు
- ప్రతిపక్ష పార్టీ నేతల ఫోన్లు ట్యాప్ చేశారు
- ఇందులో కేసీఆర్ కుటుంబ సభ్యుల ప్రమేయం ఉంది
- ఈ కేసును కాంగ్రెస్ తప్పించే ప్రయత్నం చేసినా మేము వదిలపెట్టబోం : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**విశాలభారతి,బ్యూరో :**
ఫోన్ ట్యాపింగ్ కేసు అంత ఆషామాషీ కేసు కాదని, ఇది చేసిన బీఆర్ఎస్ పార్టీ గుర్తింపును రద్దు చేయాలని ఎన్నికల కమిషన్ ను కోరుతామని, ఆ పార్టీ గుర్తింపుపై ఎన్నికల కమిషన్ సైతం పునరాలోచన చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని ఎన్నికల కమిషన్ సుమోటోగా తీసుకొని కఠినంగా వ్యవహరించాలని ఆయన కోరారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో భయంకరమైన అంశాలు బయటకు వస్తున్నాయని, కేసీఆర్ కుటుంబం బరితెగించి వ్యక్తిగత స్వేచ్ఛను హరించేలా వ్యవహరించిందని ఆయన విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పోలీస్ ఉన్నతాధికారుల తీరు విచారణలో బయటపడుతోందన్నారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో, దుబ్బాక, హుజురాబాద్, మిగతా 2లో

# ఉప్పల్ స్టేడియానికి కరెంట్ కట్

మొదటిపేజీ తరువాయి

స్టేడియంలో హైదరాబాద్ చెన్నైల మధ్య మ్యాచ్ జరగనుంది. విద్యుత్ బకాయిలు చెల్లించలేదనే కారణంగా ఉప్పల్ స్టేడియానికి విద్యుత్ శాఖ కరెంట్ సరఫరా నిలిపివేసింది. గతంలో విద్యుత్ను అక్రమంగా వినియోగించుకున్నందుకు ఉప్పల్ స్టేడియం నిర్వాహకులపై విద్యుత్ చౌర్యం కేసు నమోదు చేసినట్లు హబ్సిగూడ ఎస్.ఈ రాముడు పేర్కొన్నారు. బిల్లులు చెల్లించకుండా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(HCA) రూ.1,63,94, 521లు వాడుకున్నట్లు విద్యుత్ శాఖ ఆరోపించింది. ఉపయోగించిన కరెంట్ బిల్లును 15 రోజుల్లోపు చెల్లించాలని ఫిబ్రవరి 20వ తేదీన నోటీసులు కూడా ఇచ్చామని హబ్సిగూడ ఎస్.ఈ రాముడు తెలిపారు. అయినప్పటికీ ఉప్పల్ స్టేడియం నిర్వాహకులు స్పందించకపోవడంతో ఉప్పల్ స్టేడియానికి విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు స్పష్టం చేశారు. ఇప్పటికే ఇరుజట్ల క్రికెట్ క్రీడాకారులు ఐపీఎల్ ప్రాక్టీస్ మ్యాచ్ కోసం కూడా చేశారు. ఈ మ్యాచ్ ఎంతో కీలకమైన మ్యాచ్ కావున విద్యుత్ శాఖ అధికారులు కరెంటు సరఫరాను నిలిపివేయడం చర్చనీయాంశంగా మారింది. 2015లో కేసు నమోదు చేశామని 15 రోజుల క్రితమే స్టేడియం నిర్వాహకులకు నోటీసులు పంపినట్లుగా ఎస్ఈ రాముడు వెల్లడించారు. బిల్లులు చెల్లించకపోవడం వల్లనే ఉప్పల్ స్టేడియానికి విద్యుత్ నిలిపివేశామని ఆయన తెలిపారు. దీంతో జనరేటర్ల మీదనే ప్రాక్టీస్ మ్యాచ్ నడిచింది. ఇదిలా ఉండగా రేపు ఉప్పల్ స్టేడియం వేదికగా హైదరాబాద్, చెన్నై మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ కోసం క్రికెట్ అభిమానులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు.

# నేడు బీజేపీ రైతు సత్యాగ్రహం

- కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి
- క్వింట వడ్లు రూ.500 బోనస్ ఇవ్వాలి
- 2 లక్షల ఋణ మాఫీ చేయాలి
- అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసనలకు పిలుపు

విశాలభారతి,స్టేట్ బ్యూరో :

రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ 'ఆరు గ్యారెంటీలు' ప్రకటించి, అమలు చేస్తామని రైతులను నమ్మించి అధికారంలోకి వచ్చిందని బీజేపీ విమర్శలు చేస్తోంది. అధికారంలోకి వచ్చి 100 రోజులు దాటినా రైతులకు రుణమాఫీ చేయలేదని, కరవు వల్ల పంటలు నష్టపోతున్న రైతులను ఆదుకోవడానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని విమర్శలు చేస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఇచ్చినఅన్ని డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర నాయకత్వం 'రైతు సత్యాగ్రహం' పేరిట కాషాయపార్టీ గురువారం ఒక ప్రకటనలో నిరసనలకు పిలుపునిచ్చింది. తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించనుంది. కాగా ఇందులో ప్రధానంగా ఐదు డిమాండ్లను నెరవేర్చాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. వడ్లకు క్వింటాల్ కు రూ.500 చొప్పున బోనస్ వెంటనే చెల్లించాలని కమలం పార్టీ డిమాండ్ చేస్తోంది. రూ.2 లక్షల లోపు రైతుల బ్యాంకు రుణాలు వెంటనే మాఫీ చేయాలని పట్టుపడుతోంది. కరువు వల్ల పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కమలనాథులు డిమాండ్ చేస్తున్నారు. రైతు కూలీలకు రూ.12 వేల చొప్పున బ్యాంకు ఖాతాలో వెంటనే జమ చేయాలని, అలాగే రైతు భరోసా కింద ఎకరాకు రూ.15 వేలు చొప్పున రైతుల బ్యాంకు ఖాతాలో వెంటనే జమచేయాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. జిల్లా కేంద్రాల వారీగా నిర్వహిస్తున్న ఈ నిరసనలో బీజేపీ జాతీయ, రాష్ట్ర నాయకులు ముఖ్య అతిధులుగా హాజరుకానున్నారు.

# ఎంపీ నవనీత్ కౌర్‌కు ఊరట

## ఎల్లప్పుడూ న్యాయమే గెలుస్తుంది

విశాలభారతి,నేషనల్ బ్యూరో:

మహారాష్ట్రలోని అమరావతి ఎంపీ నవనీత్ కౌర్ రాణాకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. నవనీత్ కులధ్రువీకరణ పత్రాన్ని రద్దు చేస్తూ బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు పక్కనబెట్టింది. అలాగే నవనీత్ కౌర కుల ధ్రువీకరణ పత్రం విషయంలో స్క్రూటినీ కమిటీ నివేదికపై హైకోర్టు జోక్యం చేసుకోరాదని పేర్కొంది. నవనీత్ కౌర్ చట్టవిరుద్ధంగా కుల ధ్రువీకరణ పత్రాన్ని తీసుకున్నారని, అది చెల్లదంటూ 2021లో బాంబే హైకోర్టు తీర్పునిచ్చింది. నవనీత్‌కౌర్‌కు రూ.2 లక్షలు జరిమానా కూడా విధించింది. ఈ తీర్పుపై నవనీతక్ కౌర్ సుప్రీం కోర్టును ఆశ్రయించి, ఊరట పొందారు. ఎల్లప్పుడూ న్యాయమే గెలుస్తుందని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై నవనీత్ కౌర్ స్పందించారు. 'నా పుట్టుక గురించి ప్రశ్నలు వేసిన వారికి ఈ రోజు సమాధానం వచ్చింది. నేను సుప్రీం కోర్టుకు ధన్యవాదాలు చెబుతున్నా. ఎల్లప్పుడూ సత్యమే గెలుస్తుంది. అంబేడ్కర్, ఛత్రపతీ శివాజీ లాంటి గొప్ప వాళ్లు చూపించిన మార్గంలో నడవటం వల్ల విజయం సాధిస్తారు' అని అమరావతి ఎంపీ నవనీత్ అన్నారు.

### స్వతంత్ర అభ్యర్థిగా గెలుపు

2014 సార్వత్రిక ఎన్నికల ముందు రాజకీయ అరంగేట్రం చేశారు నవనీత్ కౌర్. ఎన్సీపీ తరఫున ఎన్నికల బరిలోకి దిగి ఓటమిపాలయ్యారు. ఆ తర్వాత 2019 ఎన్నికల్లో అమరావతి లోక్‌సభ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి శివసేన అభ్యర్థి ఆనంద్రావ్ అదసూల్ పై విజయం సాధించారు.



నవనీత్ కుల ధ్రువీకరణ పత్రాలకు సంబంధించి ఆనంద్‌రావ్ తొలుత ముంబయి జిల్లా కుల ధ్రువీకరణ నిర్ధరణ కమిటీలో ఫిర్యాదు చేశారు. అయితే ఆ కమిటీ నవనీత్ కౌర్‌కే అనుకూలంగా నిర్ణయం తీసుకుంది. దీంతో ఆనంద్‌రావ్ బాంబే హైకోర్టును ఆశ్రయించారు.

### బీజేపీ పార్టీలోకి

నవనీత్ కౌర్ ఇటీవలే బీజేపీ చేరారు. స్వతంత్ర అభ్యర్థిగా ఉన్న నవనీత్ కౌర్ను బీజేపీ ఈ లోక్సభ ఎన్నికల్లో అమరావతి స్థానం నుంచి బరిలోకి దించాలని నిర్ణయించుకుంది. ఇటీవలే తమ పార్టీ అభ్యర్థిగా ఆమె పేరును ప్రకటించింది. బీజేపీ అభ్యర్థుల జాబితాలో పేరు ప్రకటించగానే నవనీత్ కౌర్ పార్టీ కండువాను కప్పుకున్నారు.


# నేతన్నలపై కక్ష ఎందుకు?

మొదటిపేజీ తరువాయి

మాదిరే, నేతన్నలు ఆత్మహత్యలు చేసుకోవడం అత్యంత బాధకరం. వస్త్ర పరిశ్రమను ఆదుకోకపోతే కాంగ్రెస్ భారీ మూల్యం చెల్లించక తప్పదని కేటీఆర్ హెచ్చరించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటీఆర్ లేఖ రాశారు. సీఎం రేవంత్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాసిన లేఖ యధాతథంగా గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి.. బీఆర్ఎస్ పాలనలో పదేళ్లు పండుగలా కళకళలాడిన చేనేతరంగం.. మీ కాంగ్రెస్ రాగానే మళ్లీ సంక్షోభంలో కూరుకుపోయింది. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ హయాంలో వస్త్ర పరిశ్రమ ఎలాంటి దుర్భర పరిస్థితుల్లో మునిగిపోయిందో.. మళ్లీ కాంగ్రెస్ వచ్చి నాగులునెలలు గడవకముందే అదే విపత్కర పరిస్థితిని ఎదుర్కొంటోంది. మీ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న కక్షపూరిత వైఖరి వల్ల గత నాలుగు నెలలుగా నేతన్నలు చేనేత పనులకు దూరం అవడంతోపాటు, పవర్ లూమ్స్ పూర్తిగా బంద్ అయ్యాయి. చేనేత కార్మికులు, పవర్ లూమ్ ఆసాములతోపాటు కార్మికులు రోడ్డునపడటంతో.. పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, ముందుచూపు లేకపోవడం వల్ల వేలాది మంది నేతన్నలు, పవర్ లూమ్ కార్మికులు, వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఉపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో వారి జీవితాలు దుర్భరంగా మారుతున్నా మీ ప్రభుత్వానికి కనీస కనికరం లేదు. తమకు పని కల్పించాలని డిమాండ్ చేస్తూ కార్మిక లోకం.. ప్రతినిత్యం దీక్షలు, ధర్నాలు, నిరసనలతో.. ఏదో ఒక రూపంలో తమ ఆందోళన కొనసాగిస్తున్నప్పటికీ మీ ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేకపోవడం అత్యంత దారుణమైన విషయం. ఆదుకోవాల్సిన అధికార పార్టీ నేతలే కార్మికులను అవమానించేలా మాట్లాడటం.. వారి మనోస్థయిర్యాన్ని మరింత దెబ్బతీస్తోంది. ఇటీవల కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి వ్యాఖ్యలు చేయడం ప్రతి కార్మికుని గుండెను గాయపరిచింది. ఈ క్రమంలోనే ఆర్థిక ఇబ్బందులతో సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తడుక శ్రీనివాస్ అనే నేత కార్మికుడు ఉరి వేసుకుని తనువు చాలించాడు. ఇది ఆత్మహత్య కాదు.. ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యగానే నేతన్నలు భావిస్తున్నారు. నేతన్నలపైనా కాంగ్రెస్ కున్న చిన్నచూపు ఈ వ్యాఖ్యల ద్వారా స్పష్టంగా అర్థమవుతోంది.

# కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ భేటీ వాయిదా

- తెలుగు రాష్ట్రాల ప్రతినిధులు డుమ్మా
- అందుకే 12 కి వాయిదా




విశాలభారతి, స్టేట్ బ్యూరో:

కృష్ణానది ప్రాజెక్టులలో నీటిమట్టాలు పడిపోతున్న వేళ, నీటిఎద్దడిని ఎదుర్కోవడం కోసం చర్చించతలపెట్టిన కృష్ణానదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశం ఈనెల 12వ తేదీకి వాయిదా పడింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఈఎన్సీలు ఇరువురు హాజరు కావాలని కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి డీఎం రాయిపురే కోరారు. గురువారం తలపెట్టిన సమావేశానికి రెండు రాష్ట్రాల ఈఎన్సీలు హాజరు కాలేదు. దీంతో సమావేశాన్ని ఈనెల 12వ తేదీకి వాయిదా వేశారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీరు, రెండు రాష్ట్రాల తాగునీటి అంశాలపై ఈ భేటీలో చర్చించనున్నారు. రానున్న రోజుల్లో ఎదురయ్యే నీటి ఎద్దడిని ఎదుర్కొనే విషయమై సమావేశంలో చర్చ జరగనుంది. తెలంగాణకు కేటాయించిన వాటా కంటే ఇప్పటికే ఏడు టీఎంసీలకు పైగా అదనపు నీటిని వాడుకుందని ఆంధ్రప్రదేశ్ తెలిపింది. అటు 8వ తేదీ నుంచి సాగర్ కుడి కాలువ ద్వారా రోజుకు 5500 క్యూసెక్కుల చొప్పున తమకు ఐదు టీఎంసీల నీరు విడుదల చేయాలని ఏపీ ఇప్పటికే కృష్ణా నదీ యాజమాన్య బోర్డును కోరింది. ఇదివరకే బుధవారం జరగాల్సిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశాన్ని వాయిదా వేయాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలు కోరాయి. ఈ మేరకు రెండు రాష్ట్రాలు కేఆర్ఎంబీకి లేఖ రాశాయి. దీంతో త్రిసభ్య సమావేశం జరిగే అవకాశం లేకుండా పోయింది. ఇవాళ నిర్వహించాలనుకున్న సమావేశానికి ఇరు రాష్ట్రాల ఈఎన్సీలు హాజరుకాకపోవడంతో వాయిదా పడింది. మరోవైపు రాష్ట్రానికి నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా ఎన్ఎస్పీ అధికారులు నీటి విడుదల చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వేసవి అవసరాల నిమిత్తం తాగు నీటి దృష్ట్యా మాత్రమే నీటిని విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం 2500 క్యూసెక్కుల మేరకు నీటి విడుదల కొనసాగుతోంది. సాగర్ ఎడమ కాలువ కింద ఉన్న రిజర్వాయర్లను తాగునీటి కోసం నింపనున్నారు. ఇదివరకే సాగర్ నుంచి ఏపీకి తాగునీటి కోసం నీటిని విడుదల చేశారు. ఫిబ్రవరి 29న కేఆర్ఎంబీ అధికారులు నాగార్జునసాగర్ నుంచి కుడి కాలువ ద్వారా నీటిని వదిలారు. వేసవి దృష్ట్యా నీరు విడుదల చేయాలన్న ఏపీ ప్రభుత్వం అభ్యర్థన మేరకు, కేఆర్ఎంబీ అధికారులు నీటిని విడుదల చేశారు.



# తెలంగాణ భవన్‌కు వాస్తు మార్పులు

- నేతలు వలసలు పెరగడంతో నిర్ణయం
- వాస్తు దోషం కారణంగానే పార్టీకి నష్టాలు
- ఈశాన్యం వైపు నుంచి గేటు ఏర్పాటు
- కేసీఆర్ కు మళ్లీ వాస్తు పిచ్చి మొదలైందని కామెంట్లు

విశాలభారతి,హైదరాబాద్:

బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌కు వాస్తు మార్పులు చేస్తున్నారు. పార్టీ అధికారం కోల్పోవడంతో పాటు నేతల వలసలు కూడా పెరిగాయి. వాస్తుదోషం కారణంగానే పార్టీకి కష్టాలు వచ్చాయని నేతలు భావిస్తున్నట్టు సమాచారం. దీంతో అవసరమైన మార్పులు.. చేర్పులు చేయాలని నిర్ణయించారు.

ఇందులో ప్రధానమైనది కార్యాలయంలోకి వెళ్లే గేటు. తెలంగాణ భవన్ తూర్పు అభిముఖంగా ఉండగా.. వాయువ్య దిశలో ఉన్న గేటు నుంచి రాకపోకలు సాగుతున్నాయి. అలా రావడం మంచిది కాదని, ఈశాన్యం వైపు ఉన్న గేటును ఇకనుంచి రాకపోకలకు వినియోగించాలని నిర్ణయించారు. అందుకు అనుగుణంగా ఈశాన్యం వైపు ఉన్న గేటును సిద్ధం చేస్తున్నారు. వాహనాల రాకపోకలు సాగించేందుకు వీలుగా ర్యాంపు నిర్మిస్తున్నారు. వీధి పోటును దృష్టిలో ఉంచుకొని లక్ష్మీనరసింహ స్వామి చిత్రంతో కూడిన ఫ్లెక్సీని కూడా గేటుకు ఏర్పాటు చేశారు.

### ట్రాఫిక్ సమస్య కూడా కారణం...

రాకపోకలను వాయువ్యం నుంచి ఈశాన్యం వైపునకు మార్చడానికి ట్రాఫిక్ సమస్య కూడా కారణమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బంజారా హిల్స్ రోడ్ నంబర్ 12 వైపు వెళ్లే ప్రధాన రహదారి వెంట వాహనాల రాకపోకలు భారీగా పెరిగాయి. దీంతో తెలంగాణ భవన్‌లోకి వాహనాలు వెళ్లేందుకు ఇబ్బంది ఎదురవుతోంది. ఒకటి, రెండు వాహనాలు కూడా వాయువ్యం దిశలో ఉన్న గేటు వద్ద కాసేపు కూడా నిలిపి ఉంచే పరిస్థితి లేదు. దీంతో ఈశాన్యం గేటును రాకపోకలకు ఉపయోగించడం ద్వారా ట్రాఫిక్ సమస్యను అధిగమించవచ్చని భావిస్తున్నారు. వీటితో పాటు ప్రాంగణం లోపల కూడా అవసరమైన మేరకు స్వల్ప మార్పులు.. చేర్పులు చేస్తున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ దోషులను కఠినంగా శిక్షించాలి

మొదటిపేజీ తరువాయి

మునుగోడు, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించిందని ఆయన ఆరోపణలు చేశారు. ప్రతిపక్ష పార్టీ నేతల ఫోన్లను అక్రమంగా ట్యాప్ చేశారని కిషన్ రెడ్డి ఆరోపించారు. తమ పార్టీ నేతల ఫోన్లతో పాటు వ్యాపార వేత్తలు, సమాజంలో ప్రముఖుల ఫోన్లు సైతం ట్యాపింగ్ చేశారని మండిపడ్డారు. ప్రైవేట్ వ్యక్తుల ఫోన్లు ట్యాప్ చేసి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపణలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ లో కేసీఆర్ తో పాటు ఆయన కుటుంబసభ్యుల ప్రమేయం ఉందని విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ పై పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కిషన్ రెడ్డి హెచ్చరించారు. దేశ భద్రతకు విఘాతం కలుగుతుందనే అనుమానం ఉంటే హోం శాఖ కార్యదర్శి నుంచి ముందస్తు అనుమతితో ఫోన్ ట్యాపింగ్ చేయవచ్చని, కానీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా తెలంగాణను కేసీఆర్ వాడుకుని ఇష్టారాజ్యంగా వ్యవహరించారని ధ్వజమెత్తారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో రాష్ట్ర గవర్నర్ జోక్యం చేసుకోవాలని, ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించాలని కిషన్ రెడ్డి కోరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఎన్నికల కమిషన్ కూడా ఫిర్యాదు చేస్తామని కిషన్ రెడ్డి హెచ్చరించారు. కేటీఆర్ ఇటీవల అక్కడక్కడ ఒకరో ఇద్దరివో ఫోన్లు ట్యాపింగ్ చేసి ఉండొచ్చని వ్యాఖ్యానించారని, నిన్నటికి నిన్న తనకేం సంబధమని అంటున్నారని చురకలంటించారు.

గత ప్రభుత్వం రాజకీయ ప్రత్యర్థులపై అధికార దుర్వినియోగానికి పాల్పడి కక్ష సాధింపు చర్యలకు పాల్పడిందని ఆయన మండిపడ్డారు. పార్టీ ఫిరాయించిన వారికి కాంగ్రెస్, బీఆర్ఎస్ మంత్రి పదవులు ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడమే రేవంత్ రెడ్డి ఎజెండాగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు ఇచ్చిన తీర్పుపై విశ్వాసం లేదని విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాజీనామాలు చేయకుండా కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్నారని, దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామాలు చేసి పార్టీ మారాలని కిషన్ రెడ్డిసవాల్ విసిరారు. రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైందని, క్వింటాట్ కు రూ.500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ చెప్పింది బోగసేనా అని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ ఏమైందని, వాటిని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అన్ని జిల్లాల్లో రైతు సత్యాగ్రహ దీక్షల పేరిట రైతు దీక్షలు నిర్వహిస్తున్నట్లు కిషన్ రెడ్డి స్పష్టంచేశారు. ఇకపోతే పాత గ్యారంటీలకే దిక్కులేదని, కొత్తగా రాహుల్ గాంధీ ఇచ్చే హామీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని పేర్కొన్నారు. కేఆర్ఎంబీ మీటింగ్ కి ఇరు రాష్ట్రాల అధికారులు రాకపోవడమంటే ఇంతకంటే పెద్ద నిర్లక్ష్యం ఉండదని కిషన్ రెడ్డి ఫైరయ్యారు. కరవు వస్తుంటే నీటి పంపకాల కంటే ప్రభుత్వానికి పెద్ద పని ఏం ఉంటుందని నిలదీశారు.



# బిఆర్ఎస్ పార్టీని వీడిన మాజీ ఎంపిపి


రామారం సుజాత,సింగారం నారాయణ.

**విశాలభారతి,కీసర** : మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్ ఛార్జ్ తోటకూర జంగయ్య ఆధ్వర్యంలో గురువారం కీసర మండలం బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపిపి రామరం సుజాత,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సింగారం నారాయణ అలాగే అంకిరెడ్డి పల్లీ గ్రామానికి చెందిన వంద మంది బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సంధర్బంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీనీ చూసి చాలా మంది కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరిలో యాభై వేల ఓట్ల మెజారిటీతో సునీత మహేందర్ రెడ్డిని గెలిపిస్తామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో సునీత మహేందర్ రెడ్డిని గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. గ్రామంలోని యువజన సంఘాలను సంప్రందిచి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలి అని అన్నారు. పార్టీ కోసం పనిచేసే వారిని పార్టీ తప్పకుండా వారిని గుర్తిస్తుందని అన్నారు. మల్లారెడ్డి నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నావ్ నోరు జాగ్రత్త అని హెచ్చరించిన జంగయ్య యాదవ్.మేము ఎవరినీ బెదిరించి మ పార్టీలోకి రమ్మని పిలవలేదు అని అన్నారు.కీసర ఎంపిపి మల్లరపు ఇందిరా లక్ష్మి నారాయణ స్వయంగా మ మండల పార్టీ నాయకులను కలిసిన అనంతరం మమల్ని కలవడం జరిగిందని చెప్పారు .కానీ బ్లాక్ మెయిల్ రాజకీయాలు కాంగ్రెస్ పార్టీలో ఉండవ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ళ కృష్ణ యాదవ్,వర్కింగ్ పార్టీ అధ్యక్షుడు రామిడి విజయ్ కుమార్ రెడ్డి,సీనియర్ నాయకులు శివలింగాల శ్రీనివాస్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు హరి బాబూ,జూపల్లి రవీందర్,కీసర మాజీ ఉపసర్పంచ్ తటాకం లక్ష్మణ్ శర్మ,మాజీ వార్డు సభ్యురాలు రామిడి స్వప్న రెడ్డి,అరుంధతి,లోకేష్,చిక్కుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మంత్రి కోమటిరెడ్డి

మొదటిపేజీ తరువాయి

ముషిపట్ల నుంచి నమ్మకం పెట్టుకొని ముగ్గురు చిన్నపిల్లలతో బస్సెక్కింది ఓ భర్త చనిపోయిన అభాగ్యురాలు.. కనిపించినవారిని అడ్రస్ అడుగుతూ చివరికి మంత్రి కోమటిరెడ్డి ఇంటి దగ్గరికి చేరింది.రానైతే వచ్చింది కానీ.. తెలిసిన మనిషిలేడు.. మంత్రిని జీవితంలో ఒక్కసారి కలిసింది లేదు.. మంత్రిని కలిపించమని ఎవరినైనా.. అడుగుదామంటే ఏమంటారోననే భయం. బిక్కు బిక్కుమంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇంటి ముందు ముగ్గురు చిన్నపిల్లలతో కలిసి దీనంగా కూర్చుంది ఆ మహిళ. తన దినచర్యలో భాగంగా బయటికి వెళ్తున్న మంత్రి.. అక్కడ కూర్చున్న ఆ తల్లిని చూసి.. ఎవరమ్మా మీరు అంటూ పలకరించారు.. మంత్రి పలకరింపుతో.. భోరున ఏడుస్తూ తన కష్టాన్నంతా చెప్పింది ఆ తల్లి. తన భర్త బ్రెయిన్ స్ట్రోక్ తో చనిపోయాడని ఆస్తులన్నీ అమ్మి చికిత్స చేయించానని.. కానీ తన భర్త తనకు దక్కలేదని.. చేతిలో చిల్లిగవ్వ లేక పిల్లల్ని పోషించలేకపోతున్నాని. సిఎంఆర్ఎఫ్ ఇప్పించాలని కోరింది.. పేదోళ్లు కష్టం ఉందంటే కదిలిపోయే మంత్రి.. కారు దిగి ఆ అభాగ్యురాలిని, ముగ్గురు పిల్లల్ని ఇంట్లోకి తీసుకెళ్లి.. పిల్లలతో మాట్లాడి.. తండ్రి లేని లోటును తెలుసుకొని చలించిపోయాడు.. స్వయంగా మంత్రే ఇంట్లోకి వెళ్లి చాక్లెట్లు తెచ్చి అప్యాయంగా పిల్లలకు తినిపించారు.. బాగా చదువుకోవాలని ఉంది సారూ.. అన్న ఆ చిన్నారుల మాటలకు భావోద్వేగానికి గురైన మంత్రి.. ఎంత చదివితే అంత వరకు చదివిస్తానని మాటిచ్చాడు. ముగ్గురు పిల్లలతో ఇబ్బంది పడుతున్న ఆ తల్లి పరిస్థితిని గమనించి.. అప్పటికప్పుడే లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేశాడు.. సీఎం కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చూసే అధికారితో మాట్లాడి.. ముఖ్యమంత్రి గారి అనుమతితో వైద్య ఖర్చులు మొత్తం మంజూరీ చేయాలని ఆదేశించారు. తానే చెక్కును ఇంటికి పంపిస్తానని భరోసా ఇచ్చాడు. నేనున్నానని ఏ కష్టం వచ్చినా నా గుమ్మం తెరిచే ఉంటుందని భరోసా ఇచ్చి ఇంటికి పంపించారు. ఆ తల్లి వెళ్తు వెళ్తూ.. వెనక్కి తిరిగి దండం పెడుతూ.. వెళ్లింది. ఇది కథ కాదు.. కండ్ల ముందు జరిగిన నిజం. ప్రజల్ని కలవడం అంటే చిరాకుగా ఫీలయ్యే నాయకులున్న ఈ రోజుల్లో.. పేదల పట్ల మంత్రి కోమటిరెడ్డి వ్యవహరించిన తీరుకు ఆ కుటుంబమే కాదు.. అక్కడకి వచ్చిన వేలాదిమంది కాంగ్రెస్ కార్యకర్తలు భావోద్వేగానికి లోనయ్యారు.. మనసున్న మారాజు మా కోమటిరెడ్డి వెంకన్న అంటూ సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ నాయకుడి నుంచైనా ఇలాంటి ఓదార్పును చూడగలమా అంటూ తమ నాయకుడి గొప్పదనం చెప్పుకుంటూ ఉప్పొంగిపోయారు. ఇలాంటి నాయకులు కావాలనే కదా ప్రజలంతా కళ్లలో వత్తులు వేసుకొని చూసేది..





## బిజెపి జిల్లా అధ్యక్షులు యలమంచిలి వెంకటేశ్వర్ రావు

**బయ్యారం, విశాలభారతి:** జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు యలమంచిలి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బయ్యారం మండల నూతన అధ్యక్షులుగా రాసాల నరేష్ యాదవ్ ని నియమించారు. ఈ సందర్భంగా వారికి నియమక పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బిజెపి పార్టీ కోసం నాటి నుంచి నేటి వరకు బిజెపి పార్టీని బలోపేతం చేయడం కోసం కృషి చేసిన నాయకులను ఖచ్చితంగా పార్టీ గుర్తిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం మరియు రానున్న పార్లమెంటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు తమపై నమ్మకంతో బాధ్యతలు ఇచ్చిన జిల్లా అధ్యక్షులు యలమంచిలి వెంకటేశ్వరరావు కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ తమ వంతుగా పార్టీ కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వీధి కుక్కలను అరికట్టడంలో అధికారులు విఫలం

**కంటికి అవింపించని స్పెషల్ ఆఫిసర్ లు**

**విశాలభారతి పాలేరు:** ఒక ఘటన జరిగి 24 గంటలు గడవకముందే వీధి కుక్కల దాడిలో మరో 40 మేకలు చనిపోయిన సంఘటన తిరుమలాయపాలెం మండలంలో చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామానికి చెందిన కొమ్ము వెంకన్న తండ్రి చంద్రయ్య నిరుపేద దళిత కుటుంబానికి చెందినవాడు. గత నాలుగు సంవత్సరాలుగా మేకలు కాపరిగా జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలోనే గురువారం దొడ్డిలో ఉన్న 40 మేకలను వీధి కుక్కలు అతి కిరతకంగా పికి చంపాయి. తీరా ఎదిగిన జీవలు చనిపోవడంతో మేకల ఆదాయం పైన కుటుంబం ఆధారపడి జీవిస్తున్నామని బాధితుడు వెంకన్న ఆరోపించారు. వీటి విలువ 4లక్షలు ఉంటుందని తెలిపారు. ఎవరికీ గోడు విన్నావుచుకోవాలో అర్థం గాక అతను విలపించే తీరు పలువురిని కంట తడి పెట్టించింది. వ్యర్థలు రోడ్డు ప్రక్కల పొయ్యడంతో కుక్కలకు స్తవరంగా మారిందని పలుమార్లు కుక్కల దాడిని అరికట్టాలని గ్రామ పంచాయితీ అధికారులకు చెప్పినప్పటికి పట్టించుకోలేదని వాపోయారు. దళితుడైనా బాధితుడి వెంకన్న ను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

## టీఎస్ సెట్ సభ్య కార్యదర్శిగా ప్రో.జి.నరేష్ రెడ్డి



**సికింద్రాబాద్, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర అర్హత పరీక్ష ( టీఎస్ సెట్ ) సభ్య కార్యదర్శిగా ఓయూ కామర్స్ కళాశాల వాణిజ్య శాఖ ప్రో. జి. నరేష్ రెడ్డి నియమిస్తు వీసీ ప్రో.రవీందర్ నియామక పత్రం అందజేశారు. ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి ఇప్పటి వరకు టీఎస్ సెట్ సమన్వయకర్తగా పనిచేశారు. ప్రస్తుతం అయిన ఓయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా పని చేస్తున్నారు.



## ఎన్నికల ప్రచారంలో జోరు పెంచిన సునీత మహేందర్ రెడ్డి

**ఓటు కోసం జనంతో నడక,యోగ ధ్యానం మల్కాజిగిరి,కంటోన్మెంట్ గెలుస్తామని దీమా**

**విశాలభారతి,సికింద్రాబాద్ కంటోన్మెంట్ :**
మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ఎన్నికల ప్రచార జోరు పెంచారు. మార్నింగ్ వాక్, యోగ ధ్యానం చేసి ఓటర్లకు చేరువయ్యారు. మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం కంటోన్మెంట్ సికింద్రాబాద్ అసెంబ్లీ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో ఓటు వేసి గెలిపించాలని కంటోన్మెంట్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీ గణేష్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.
సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లోని మన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో తెలంగాణ ప్రజానీకానికి ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటి పథకాలు అమలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీగణేష్ అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గం వార్డ్ 1, మరియు వార్డ్ 6 లో పలు పార్కులలో మార్నింగ్ వాక్ లో శ్రీ గణేష్ హాజరై మార్నింగ్ వాకర్స్ తో ముచ్చటించారు, మార్నింగ్ వాక్ ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.
అనంతరం శ్రీ గణేష్ మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణం. గృహలక్ష్మి పథకం క్రింద రెండు వందల యూనిట్స్ వరకు ఉచిత కరెంటు. ఐదువందల రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇలాంటివి పేద ప్రజల కోసం అమలు అవుతు న్నాయని అన్నారు. ప్రతి పేద వారికి ఆరు ప్రభుత్వ పథకాలు అందేలా తాను కృషి చేస్తానని అన్నారు. త్వరలో అరుహులైన వారికి ఇందిరమ్మ ఇళ్లను కూడా అందజేస్తామని హామీచ్చారు. వంద రోజుల్లో పేద ప్రజల కోసం పథకాలు అమలు చేస్తున్నప్పటికీ బి అర్ఎస్ . బీజేపీ పార్టీ ల నేతలు ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. మే పద మూడున జరిగే లోక్ సభ ఎన్నికతో పాటు కంటోన్మెంట్ ఉప ఎన్నిక సందర్భంగా ప్రతి ఒక్కరు రెండు ఓట్లు వేయాలని ఆ రెండు ఓట్లు కూడా చేతి గుర్తుపై వేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో బద్దం బలవంత్ రెడ్డి(A బ్లాక్ అధ్యక్షులు ), అమరేందర్ రెడ్డి, శామ్యూల్ గారు, సదానంద్, సంజీవ, శరత్, నాగిరెడ్డి, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# యధేచ్ఛగా హోం సర్వీస్..?

**ఎల్బీనగర్ విశాలభారతి:**

భారతదేశం శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో ఎంతో అభివృద్ధి చెందుతూ ప్రజలకు ఒక దిశ దశ చూపుతున్న ప్రస్తుత తరుణంలో అదే స్థాయిలో ప్రజలు వివిధ రకాల వింత పోకడలకు అలవాటు పడుతున్నారు. విచ్చలవిడితనంతో తాను చేయదలుచుకున్న పనులను చేసుకుంటూ పోతున్నారు. బ్రతుకుతెరువు, జీవనోపాధి, ఆర్థిక స్థిరత్వం తదితర అంశాలపై అవగాహన పెంచుకొని ఎలాగైనా డబ్బు సంపాదించాలని ఏకైక కారణంతో తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు. అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహిస్తూ ముందుకు వెళ్తున్నారు. ఇలాంటి వాటిని అరికట్టాల్సిన సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో పటిష్టమైన నిఘా వ్యవస్థ ఉన్నప్పటికీ ఇలాంటి సంఘటనలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి.

**అసలేం జరుగుతుంది..**

హోమ్ సర్వీస్. ఈ పేరు వినగానే ఆన్ లైన్ ద్వారా ఇంటికే వివిధ రకాల వస్తువులను, పుడ్డు ను దిగుమతి చేసుకుంటున్న సందర్భం. లీగల్ గా ఏదిజరిగినా సరే కానీ, ఇక్కడ హోమ్ సర్వీస్ కు అర్థం వేరేలా వినపడుతుంది. హోం సర్వీస్ ద్వారా అసాంఘిక కార్యకలాపాలకు అమ్మాయిలు సరఫరా జరుగుతుంది.

**హోమ్ సర్వీస్ వెళ్లేవారు ఎవరు..**

గతంలో స్పా కేంద్రాలలో పనిచేసిన అమ్మాయిలు హోమ్ సర్వీస్ పేరిట కార్యకలాపాలు సాగిస్తున్నారు. స్పాకేంద్రాలలో పని చేసినప్పుడు యజమానికి అనుగుణంగా నడుచుకునేవారు. అతను ఇచ్చినంత తీసుకొని ఇంటి ముఖం పట్టేవారు. అక్కడికి వచ్చిన కస్టమర్ల ఫోన్ నెంబర్లు తీసుకొని స్పా కేంద్రాల్లో పని చేయడం మానేసి హోమ్ సర్వీస్ పేరిట బుకింగ్స్ చేసుకుంటున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఒక గంటకు 4 వేలు డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలిసింది. అదే రాత్రి సమయాలలో వేరే చార్జీలు వసూలు చేస్తున్నారని ఈదందా నడవడానికి స్పాకేంద్రాల యజమానుల ప్రమేయం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హోమ్ సర్వీస్ ఎక్కువగా స్పా కేంద్రాలలో ఫ్రంట్ ఆఫీస్ లో పనిచేసిన వారు చేస్తున్నట్లు వినికిడి. వాట్సాప్ గ్రూప్ ద్వారా ఈ కార్యకలాపాలు సాగిస్తున్నట్లు చర్చనడుస్తుంది.

**తనిఖీలు చేస్తే..**

హోమ్ సర్వీస్ ఎంచుకున్న అమ్మాయిలు ఎక్కువగా ఓయో గదులు, రిసార్ట్స్ కు ప్రాధాన్యత ఇస్తున్నారు. అందుకే ఓయో గదులు నిత్యం కళకళలాడుతున్నాయి.
కస్టమర్ వీలును బట్టి రిసార్ట్స్ సైతం ఎంచుకుంటున్నారు. అపార్ట్ మెంట్స్ లేదా వారు నివసించే ఇండ్లలోకి పిలిపించుకుని సర్వీస్ చేస్తున్నట్లు తెలిసింది. ఎల్బీనగర్ లో స్పా కేంద్రాలపై దాడులు చేస్తే ఇలాంటి నేరాలు విషయాలు బయటకు వచ్చే అవకాశముంది.




**బ్లాక్ మెయిల్..**

**హోమ్ సర్వీస్ కు వెళ్లే మగవారికి చేదు అనుభవం ఎదురైనట్లు తెలిసింది. నివాసాలలోకి పిలిపించు కున్నపుడు న్యూడ్ గా ఉన్న సమయంలో అతనికి తెలియకుండా ఫోటోలు తీసి తరవాత బ్లాక్ మెయిల్ చేస్తున్న సంఘటనలు పలుచోట్ల జరిగినట్లు తెలిసింది. గతంలో మాదాపూర్ లో ఒక అమ్మాయిని నలుగురు వ్యక్తులు తమ గదికి పిలుచుకుని దౌర్జన్యంగా నాలుగు రోజులు అత్యాచారం చేయగా బయటికి పంపకపోవడంతో అర్ధనగ్నంగా కిటికీ గ్లాస్ బ్రేక్ చేసి కిందకి దూకి పోలీసులను ఆశ్రయించగా ఆ నలుగురు కటకటాలపాలయ్యారు. గతంలో చైతన్య పురి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి అమ్మాయి న్యూడ్ గా ఉన్న సమయంలో ఫోటోలు తీసి బెదిరించడం మొదలు పెట్టాడు. నీవు ఇలాంటి పనులు చేస్తున్నావని మీ కుటుంబ సభ్యులకు ఫోటోలు వీడియోలు పంపిస్తానని బెదిరింపులు చేసాడు. డబ్బులు సైతం వసూలు చేసినట్లు అప్పట్లో పోలీసుల దర్యాప్తులో తేలింది.**

## జన జాతర సభ దేశానికి దిశానిర్దేశం

- **ఈ నెల 6న తుక్కుగూడలో సభ**
- **భారీగా జనసమీకరణ**
- **సభ స్థలానికి ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క**



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
కదం తొక్కుదాం, కాంగ్రెస్ తడాఖా దేశానికి చాటుదామంటూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. తుక్కుగూడలో జరిగే జన జాతర సభ, దేశానికి దిశా నిర్దేశం చేయబోతోందని ఆయన స్పష్టం చేశారు. బుధవారం ఆయన తుక్కుగూడలో సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. దేశంలోనే తుక్కుగూడ సభ చారిత్రాత్మకం కానుందని, లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోను జన జాతర సభ నుంచే ఏఐసీసీ ప్రకటించనుందని పేర్కొన్నారు. దేశ భద్రతకు వాడాల్సిన కమ్యూనికేషన్ వ్యవస్థను, గత పాలకులు వ్యక్తిగత అవసరాలకు వినియోగించారని మంత్రి భట్టి దుయ్యబట్టారు. వ్యక్తిగత కుటుంబ జీవితాలు, వ్యాపారులు, అధికారులు, జడ్జీలు ఏం మాట్లాడుకుంటున్నారో నిబంధనలకు విరుద్ధంగా విన్నారని మండిపడ్డారు. ఈ వ్యవహారంపై పద్ధతి ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ఏకైక దిక్కు కాంగ్రెస్ మాత్రమేనని తెలిపారు. అవాస్తవాలు మాట్లాడే బీఆర్ఎస్ ప్రతిపక్షంగా కూడా పనికిరాదని మంత్రి భట్టి ఎద్దేవా చేశారు. పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ నాయకులు, గత పాపాలకు బాధ్యత లేదంటే ఎలా అని ప్రశ్నించారు. జూన్ మాసంలో వచ్చిన వర్షాలను కేసీఆర్ ఒడిసి పట్టలేదని, అవసరం లేకున్నా గొప్పల కోసం నాగార్జున సాగర్ నీటిని కిందికి వదిలారని ఆయన పేర్కొన్నారు. నిర్మాణ లోపంతో కాళేశ్వరంలో గోదావరి నీటిని కిందికి వదలాల్సి వచ్చిందని, కేసీఆర్ తప్పిదాల వల్ల రాష్ట్రం ఇబ్బంది పడుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఇచ్చిన హామీలను ఎలా అమలు చేస్తుందో, తెలంగాణ మోడల్‌గా తుక్కుగూడలో ఏఐసీసీ నాయకత్వం సందేశం ఇవ్వబోతోందని మంత్రి భట్టి పేర్కొన్నారు. హామీల అమలులో ఒక్కరోజు ఆలస్యమైనా ఆలస్యమేనని భావించి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి తెచ్చామన్నారు. నిరుపేదల ఆరోగ్యం కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో డ్వాక్రా సంఘాలకు రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలను అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. మూసీ నదిని పునర్జీవింపజేసి లండన్‌లోని థేమ్స్ నదిని మరిపించే ప్రణాళికను సిద్ధం చేశామని మంత్రి భట్టి తెలిపారు. హైదరాబాద్ మెట్రో విస్తరణ చేపట్టారాని, ధరణి వ్యవస్థను సర్వనాశనం చేసి రైతులను ఇబ్బంది పెడితే సమస్యలకు పరిష్కారాలు చూపిస్తున్నామన్నారు. కేసీఆర్ ఫామ్హౌస్లో మూడు నెలలు పడుకొని బయటికి వచ్చి, కరెంటు లేదంటూ మాట్లాడుతున్నారని భట్టి మండిపడ్డారు. భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్కు పనికిరాని సబ్ క్రిటికల్ టెక్నాలజీని వాడారని మండిపడ్డారు. "దేశ భద్రతకు వాడాల్సిన కమ్యూనికేషన్ వ్యవస్థను, గత పాలకులు వ్యక్తిగత అవసరాలకు వినియోగించారు. వ్యక్తిగత కుటుంబ జీవితాలు, వ్యాపారులు, అధికారులు, జడ్జీలు ఏం మాట్లాడుకుంటున్నారో నిబంధనలకు విరుద్ధంగా విన్నారు. ఈవ్యవహారంపై పద్ధతి ప్రకారం విచారణ జరుగుతోందని అన్నారు



## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాగి వేణు

**వనపర్తి, విశాలభారతి:** జిల్లా కేంద్రంలోని కమల్ నగర్ ప్రాంతంలో కాగితల రాజేష్, కాగితాల కవిత నూతన వధూవరులను కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి రాగి వేణు ఆశీర్వదించారు. నూతన వధూవరులకు కానుకలు సమర్పించి, కొత్త దాంపత్య జీవితంలో సుఖ సంతోషాలతో ఉంటూ, ఆదర్శ దంపతులుగా నిలవాలని ఆకాంక్షించారు. నిజ జీవితంలో పెళ్లి కీలకమైన ఘట్టమని, వధూవరులపై ఎల్లప్పుడూ ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు, తదితరులు ఉన్నారు.

## భర్త, ప్రియుడు ఇద్దరితో కలిసి ఉంటాను

**విశాలభారతి, ఉత్తరప్రదేశ్:**
ఒక మహిళకు భర్త, పిల్లలు ఉన్న మరో వ్యక్తితో ప్రేమాయణం నడిపింది. చివరకు అది బయటపడటంతో ఇద్దరితో కలిసి ఉంటానంటూ మొండిపట్టు పట్టింది. అందుకు ఇంట్లోవాళ్లు అంగీకరించకపోవడంతో కరెంట్ పోల్ ఎక్కి నిరసన చేపట్టింది. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పుర్‌లో బుధవారం జరిగిన ఈ ఘటన ప్రస్తుతం వైరల్ అవుతోంది. పిప్రాయిచ్ ప్రాంతానికి చెందిన ఓ 34 ఏళ్ల మహిళకు చాలా ఏళ్ల క్రితం ఓ వ్యక్తితో వివాహమైంది. వీరికి ముగ్గురు సంతానం. అయితే, గత ఏడేళ్లుగా ఆ మహిళ పొరుగూరికి చెందిన మరో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఇటీవల భర్తకు ఈ విషయం తెలియడంతో ఆమెను నిలదీశాడు. దీంతో వారి మధ్య గొడవ జరిగింది. ప్రియుడు తమతోనే ఉంటాడని, అలాగైతే ఇంటి ఆర్థిక సమస్యలు కూడా తొలుగుతాయని భర్తను కోరింది. ఇందుకు అతడు అంగీకరించకపోవడంతో ఆత్మహత్య చేసుకుంటానంటూ బెదిరించింది. ఈ క్రమంలోనే గ్రామంలోని విద్యుత్ స్తంభం ఎక్కి నిరసన చేపట్టింది. గమనించిన స్థానికులు వెంటనే ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌కు ఫోన్ చేయడంతో వారు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. అనంతరం పోలీసులు అక్కడకు చేరుకుని బలవంతంగా కిందకు దించాల్సి వచ్చింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి.



## కంటోన్మెంట్ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

**ఊసరవెల్లి రంగుల్లా కాంగ్రెస్ నేతల తీరు ఈటల రాజేందర్**

**విశాలభారతి,సికింద్రాబాద్ కంటోన్మెంట్ :**
ఏ కాలనీకి పోయినా, ఏవాడకు పోయినా, అందరూ అడిగేది కంటోన్మెంట్‌లో అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వం చేసింది తప్పా రాష్ట్రప్రభుత్వం నుండి ఎలాంటి సహకారం అందలేదు అభివృద్ధి జరగలేదని బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఆరోపించారు . కావున ఈ లోక్‌సభ ఎన్నికలలో ఖచ్చితంగా బీజేపీనే గెలిపించాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా కంటోన్మెంట్ సికింద్రాబాద్ నియోజకవర్గం లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు స్థానిక కాలనీల ప్రజలు ఒక నిర్ణయించుకున్నారని, మోదీతో కలిసి నడుస్తామని జనం చెప్పారని స్పష్టం చేశారు . నిజమైన పేద ప్రజలను ఆదుకునే ప్రభుత్వం కేంద్రప్రభుత్వమే అని ఈటల తెలిపారు. కరోనా సమయంలో నేను చేసిన సేవ ఇప్పటికీ గుర్తుపెట్టుకున్నామని, మీరు ఏ విషయం మాకు వివరించాల్సిన అవసరం లేదని, మీరు ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో స్కూళ్లకు సన్నబియ్యం అన్నం పెట్టించిన సంగతి మరిచిపోలేదని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీకి, బీఆర్ఎస్ పార్టీకి డబ్బు మీదనే కానీ ప్రజా సంక్షేమం పట్ల శ్రద్ధ లేదని ఏద్దేవా చేశారు. త్రిపుల్ తలాక్ చట్టం తర్వాత ముస్లింలు కూడా మోదీకే మద్దతు పలుకుతున్నారు. ముస్లిం మహిళలు కూడా మోదీకే జై కొడుతున్నారు. కేవలం మూడు మాటలతో భార్యాభర్తలు విడిపోకూడదని కేంద్రప్రభుత్వం ఈ చట్టం చేసింది. ఇప్పుడు ప్రజలు 500, 1000 రూపాయలకు ఓట్లు వేసే పరిస్థితి లేదు. వారు చాలా ఆలోచించి ఓట్లు వేస్తున్నారు.
ఎన్నికల ప్రచారం భాగంగా గౌతమ్ నగర్, మల్కాజ్‌గిరిలలో ప్రచారం చేశారు. కంటోన్మెంట్ పరిధిలో మా కార్యకర్తలు అందరూ కలిసి మెలసి పనులు చేస్తున్నారు. ఈ విషయంలో చాలా సంతోషంగా ఉంది. మొత్తం తెలంగాణలో ఇతర పార్టీలకు లేని కార్యకర్తలు, త్యాగశీలురు బీజేపీలో ఉన్నారు. వారు ఎలాంటి పదవులు కోరుకోవడం లేదు. మా జీవిత స్వప్నం బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి రావడమే అని చెప్తున్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంటులో బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్ కూడా రాదు. కాంగ్రెస్ పార్టీ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తుంది. ఒక పార్టీలో గెలిచి, మరో పార్టీలో మారిపోయి, పదవులు పొందడం అనేది నీచమైన పని అని రేవంత్ రెడ్డి గతంలో చెప్పారు. అలా మారినవారిని పిచ్చికుక్కలని కొట్టినట్టు కొట్టమన్నారు.. కానీ పార్టీ మారిన దానం నాగేందర్‌కు ఎలా టిక్కెట్ ఇచ్చారో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి. పొన్నాల లక్ష్మయ్య పార్టీ మారినప్పుడు చచ్చే వయసులో ఇదేం పని అన్నారు. మరి కేకే గారి పట్ల మీరు చేసింది ఏంటి? 11 శాతం ఉన్న మాదిగలకు ఒక్క సీటుఇవ్వకుండా మోసం చేసిన పార్టీ కాంగ్రెస్. కుప్పిగంతులు నడవవు
ఊసరవెల్లి కంటే తొందరగా రంగులు మారుస్తున్నారు రేవంత్ రెడ్డి. అధికారంలోకి రాకముందు ఒకమాట వచ్చాక మరోమాట మాట్లాడుతున్నారనీ పేర్కొన్నారు.





## రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం

**నడిగూడెం, విశాలభారతి:** త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలిచి రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని మండల పార్టీ అధ్యక్షులు భూత్కూరి వెంకటరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 6 తేదీన హైదరాబాదు తుక్కగుడా లో జరిగే కాంగ్రెస్ జన జాతర బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాయ మాటలతో పది సంవత్సరాల నుండి దేశాన్ని అప్పులపాలు చేసి కుబేరులకు దేశాన్ని అమ్మి దేశభక్తి ముసుగులో ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని అవమానపరుస్తున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో బిజెపిని తరిమికొట్టి కాంగ్రెస్ పార్టీని అధికారులకు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొల్లు రామారావు, దేవబత్తిని రమేష్ మండల ఉపాధ్యక్షుడు దున్న శ్రీను మండల కార్యదర్శి వేపూరి సుధీర్ ఎంపీటీసీ శ్రీను నాయకులు బాణాల నాగరాజు మహిళా అధ్యక్షురాలు నలిని రెడ్డి నర్సిరెడ్డి గోవర్ధన్ సోమయ్య గురునాథం పుల్లయ్య రవి విజయ వర్ధన్ రెడ్డి కాసాని వెంకన్న వినయ్ వర్ధన్ బాబు,కత్తి విజయ్ రాము పల్లపు శ్రీను విజయరామారావు వెంకటేశ్వర్లు మహేందర్ నాగరాజు అంజి చంద్రయ్య నాగరాజు శ్రీను గోవిందు వీరబాబు శివకృష్ణ అబ్బిరెడ్డి బిక్షం స్వామి వెంకటరెడ్డి శ్రీను మాదవరావు. తదితరులు ఉన్నారు.





## జర్నలిస్టుల సమస్యలపై గళమెత్తిన డబ్ల్యూజెఐ

- **బీజేపీ మేనిఫెస్టోలో హామీలు ఇవ్వాలని కోరిన రావికంటి**

**విశాలభారతి,హైదరాబాద్:** జర్నలిస్టుల సమస్యలపై డబ్ల్యూజెఐ గళమెత్తింది. భారతీయ మజ్దూర్ సంఘ్ ( బిఎంఎస్ ) కు అనుబంధంగా ఏర్పాటై పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి జాతీయ స్థాయిలో కృషిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా తెలంగాణలోనూ కార్యకలాపాలు ప్రారంభించింది. జిల్లాల వారీగా శాఖల ఏర్పాటుతో పాటు సమస్యలపై పోరాటానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా భారతీయ జనతా పార్టీ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ప్రకటించనున్న మేనిఫెస్టోలో జర్నలిస్టుల సమస్యలను ప్రస్తావించి..వాటి పరిష్కారానికి స్పష్టమైన హామీలు ఇవ్వాలని కోరింది. మేనిఫెస్టో రూపకల్పన కోసం సంఘటిత, అసంఘటిత కార్మికులతో బీజేపీ బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో WJI రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ పాల్గొన్నారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రసంగించి వాటిని బీజేపీ మేనిఫెస్టోలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. మేనిఫెస్టోలో చేర్చాల్సిన అంశాలతో రూపొందించిన వినతి పత్రాన్ని బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే.లక్ష్మణ్ లకు అందజేశారు. జర్నలిస్టుల కోసం కొత్త వేజ్ బోర్డును ప్రకటించి, వీలైనంత తొందరగా సిఫార్సులను అమలు చేయాలని కోరారు. నిబంధనల ప్రకారం నియామకాలు చేపట్టి, అన్ని ప్రయోజనాలు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని. తక్కువ వడ్డీకి ఇంటి రుణాలు అందించాలని, ఉచిత విద్య, వైద్య సౌకర్యాలు కల్పించాలని, బస్సులు, రైళ్లలో ఉచితంగా ప్రయాణించే వెసులుబాటు ఇవ్వాలని కోరారు. ఇంకా అనేక అంశాలను వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతుల స్వీకరణ కోసం ఏర్పాటుచేసిన బాక్సులలోనూ పలువురు సూచనపత్రాలు వేశారు.ఈ సమావేశంలో (బిఎంఎస్) అఖిల భారత ఉపాధ్యక్షుడు మల్లేశం, రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాంమోహన్, బిఎంఎస్, నాయకుడు రవిశంకర్ , జీహెచ్ఎంసీ నేత శంకర్ డబ్ల్యూజెఐ రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్ రజ్జూభయ్యా, తదితర నేతలు పాల్గొన్నారు.



## ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే తెల్లం

- **ఆలయంపై సూర్య రథములో గల శ్రీగాయత్రీ దేవి అదీష్టాపన**

భద్రాచలం, విశాలభారతి: పట్టణంలోని చర్ల రోడ్ రాజుపేట నందు గల శ్రీరామ గాయత్రి ఆలయాన్ని గురువారం భద్రాచలం శాసన సభ్యులు డా. తెల్లం వెంకట్రావు గురువారం సందర్శించారు. ఇటీవల ఆలయంపై సూర్య రథములో గల శ్రీగాయత్రీ దేవి అధీష్టించారు. అలాగే శిల్పకళ, యాగశాల, అన్నదాన వసతి హాలు నిర్మాణం తదితర పనులు చేపట్టేందుకు సంకల్పించారు. కాగా గురువారం సూర్యరథములో గల శ్రీగాయత్రీ దేవి అధీష్టించిన సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన పూజాది కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీగాయత్రోపాసకులు, ఆలయ అధ్యక్షులు ఎమ్. రామ బ్రహ్మచారి ఎమ్మెల్యే తెల్లంను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ అమ్మవారి కృపాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో, అష్టశ్వర్యాలతో ఉండాలని ఆకాక్షించారు. అనంతరం ఆలయ అధ్యక్షులు రామ బ్రహ్మచారి మాట్లాడుతూ ఆలయంలో చేపట్టనున్న శిల్పకళ, యాగశాల, అన్నదాన వసతి హాలు నిర్మాణం తదితర పనులకు భక్తులు విరాళాలు అందించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ప్రారంభించారు. పలువురు భక్తులు అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షులు పూనెం వీరభద్రం, సెక్రటరీ కడియం శ్రీను, జాయింట్ సెక్రటరీ గోవర్ధన వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ మామిడి వీరభద్రంతో పాటు ప్రముఖ పురోహితులు కాకరాల శర్మ తదితరులు పాల్గొన్నారు.



## పోస్టర్ ఆవిష్కరించిన ఎస్పీ

- **డ్రగ్స్ కు బానిసలు కావద్దు ఎస్పి**

**సూర్యాపేట, విశాలభారతి:** గంజాయి లాంటి మత్తు పదార్థాలను, కల్తీ కల్లు నిర్మూలించడం పట్ల ప్రజలు, యువత అవగాహన కలిగి ఉండాలని ప్రజా అవగాహన పోస్టర్ ను ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్ అధనపు ఎస్పి, డీఎస్పీ లతో కలిసి గురువారం రోజున తన కార్యాలయం నందు ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో వారు అందించిన పోస్టర్స్ జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్లకు అందించాం అన్నారు. గంజాయి వల్ల సమాజానికి హాని ఉన్నదని, యువశక్తి నిర్వీర్యం అవుతుందని, గంజాయి నిర్మూలనలో ప్రతిఒక్కరు బాగస్వామ్యం కావాలని అన్నారు. గంజాయి నిర్మూలన, వాటి మూలాలను తొలగించడం కోసం జిల్లా పోలీసు శాఖ పటిష్టంగా పని చేస్తున్నది అని ఎస్పీ గారు ఈ సందర్భంగా తెలిపినారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నందు అదనపు ఎస్పీలు నాగేశ్వర రావు, జనార్ధన్ రెడ్డి, డిసి ఆర్ బి డీఎస్పీ మట్టయ్య, కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, సీఐలు రాము, రఘువీర్ రెడ్డి ఉన్నారు.



## నవ దంపతులను ఆశీర్వదించిన గౌని ఐలయ్య

**బయ్యారం, విశాలభారతి:** విబిటి ఫంక్షన్ హాల్ లో గండు చిన్న వెంకన్న కుమార్తె వివాహానికి హాజరై నవ దంపతులను ఆశీర్వదించిన బయ్యారం మాజీ జెడ్పిటిసి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య. ఈ కార్యక్రమంలో బయ్యారం సీనియర్ ఎంఎల్ పార్టీ నాయకులు ముల్కూరు సత్తిరెడ్డి, అలియాస్ (జగ్గన్న) సిపిఎంఎల్ పార్టీ సీనియర్ నాయకులు గండు వెంకటేశ్వర్లు గౌడ్, మరియు గౌడ సంఘం పెద్దలు, తెలంగాణ బిసి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త వినయ్ బాబు, టీచర్ మీరా, మాజీ ఇస్లాపురం ఉప సర్పంచ్ కత్తి రమేష్, గౌడ సంఘం నాయకులు మేకపోతుల నరసయ్య గౌడ్, బయ్యారం మండలం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గండు సురేష్, మరియు బీసీ నాయకులు గండు నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఐకెపి కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

- **ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి**
- **కరువు మండలాలను వెంటనే ప్రకటించాలి**
- **సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు**

**సూర్యాపేట, విశాలభారతి**: యాసంగి ధాన్యం చేతికి వచ్చినందున అన్ని గ్రామాల్లో వెంటనే ఐకెపి కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ధర్మాభిక్షం భవన్ లో నిర్వహించిన సిపిఐ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాసంగి వరి సీజన్ ప్రారంభం అవుతున్న సందర్భంగా ప్రభుత్వం వెంటనే అన్ని గ్రామాలలో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం మూలంగా రైతులు ధాన్యాన్ని మధ్య దళారులకు అమ్మాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. దీంతో గిట్టుబాటు ధర లభించక రైతాంగం తీవ్రంగా నష్టపోతుందన్నారు. వర్షాభావంతో ఇప్పటికే సగం వరి చేలు ఎండిపోయాయన్నారు. ప్రభుత్వం తక్షణమే నిర్ణయించిన మద్దతు ధరల బ్యానర్ పెట్టాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన బోనస్ 500రూ కూడా ఈ రబి లో రైతుల ఎకౌంట్లో జమ చేయాలని కోరారు. జిల్లాలో అనేక గ్రామాల్లో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే ప్రత్యేక సమావేశం నిర్వహించి తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న గ్రామాలలో అద్దె బోర్లా ద్వారా ప్రజలకు తాగునీరు అందే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు చామల అశోక్ కుమార్, జిల్లా కార్యదర్శి కొండలు తదితరులు పాల్గొన్నారు.



## యువత స్వశక్తితో ఎదగాలి

- **16వ వార్డు కౌన్సిలర్ సలిగంటి సరిత వీరేందర్**

**సూర్యాపేట, విశాలభారతి:** యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వశక్తితో ఎదగాలని 16 వార్డు కౌన్సిలర్ సలిగంటి సరిత వీరేందర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ రోడ్డు మార్గంలో ఎడిఎంఎస్ ఈ బైక్ పాయింట్ ఎదురుగా గల వంశి అయ్యప్ప నూతన హోటల్ ను ప్రారంభించారు. అనంతరం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేందర్ మాట్లాడుతూ కలెక్టరేట్ కు వెళ్లే ప్రజలు భోజనం కోసం ఇబ్బంది పడకుండా ఇక్కడ హోటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. నాణ్యతతో కూడుకున్న మంచి ఆహారాన్ని అందించి ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. యువత ఇంకా వ్యాపారంగంలోకి రావాలని ఆకాంక్షించారు.హోటల్ నిర్వాహకులు ధరావత్ దేవా నాయక్ ఎస్ బీఐ బ్యాంకు వద్ద టీ స్టాల్ నిర్వహిస్తూ ఎంతో మంచి పేరు తెచ్చుకున్నారని తెలిపారు. అదేవిధంగా ఈ హోటల్ ను కూడా మంచిగా నడిపిస్తూ మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ధరావత్ లత, చల్ల మధు, శాంతి ప్రియ, తదితరులు పాల్గొన్నారు.



## దళారులను నమ్మి మోసపోవద్దు

- **ఏపిఎం రాములు**

**మరిపెడ, విశాలభారతి:** డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలంలో ఉన్న రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించాలని మరిపెడ ఏపిఎం రాములు రైతులకు సూచించారు. మరిపెడ మండలం వీరారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో సహజ గ్రామ మహిళా సంఘం ఏర్పాటు చేసుకున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపిఎం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులు వరి ధాన్యం కొనుగోలు తూకంలో పాత పద్ధతులను అవలంబిస్తూ మోసం చేస్తున్నారని అన్నారు. అలాంటి దళారువేపాలను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాలలో దాన్యం అమ్ముకోవాలని రైతులను కోరారు. ఇందుకు మద్దతు ధరగా ఏ గ్రేడ్ రకానికి రూ.2203,సాధారణ రకానికి రూ .2183 చొప్పున రైతుల వద్ద వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులంతా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీ రుక్మిణి, సీఏ గాజుల రాణి, మహిళా సంఘం అధ్యక్షురాలు సోమలక్ష్మి, కార్యదర్శి ఎల్లమ్మ, నాగమణి పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం



**సూర్యాపేట, విశాలభారతి**: పట్టణంలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రెడ్డి సంక్షేమ భవనంలో నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ గా పదవి విరమణ పొందిన అలుగుబెల్లి జగన్మోహన్ రెడ్డికి గురువారం సంఘ భవనంలో సన్మాన కార్యక్రమం రెడ్డి సంఘం తరఫున ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూకల సుదర్శన్ రెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైనందున హర్షం వ్యక్తం చేశారు. అలుగుబెల్లి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ 40 సంవత్సరాలు పోలీసు వివిధ శాఖలో పనిచేసి చిన్న స్థాయి నుండి సబ్ ఇన్స్పెక్టర్ గా పదవి విరమణ పొందాను, ఓసి రెడ్డి కులం వారికి ప్రమోషన్లు కరువై నేను ఎస్సై గా పదవి విరమణ పొందే దౌర్భాగ్యస్థితి ఎదుర్కొన్నానని, ఇప్పటి నుండి రెడ్డి కుల సంఘం శ్రేయస్సు కొరకై అహర్నిశలు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గోదాల రంగారెడ్డి,ప్రధాన కార్యదర్శి చిలుముల సునీల్ రెడ్డి,కొండపల్లి దిలీప్ రెడ్డి,దేవి రెడ్డి రవీందర్ రెడ్డి,తుమ్మ రామచంద్ర రెడ్డి( ఎల్ఐసి),దండ వెంకట్ రెడ్డి,కట్కూరి చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఓటు వినియోగంపై అవగాహన ర్యాలీ

**భద్రాచలం, విశాలభారతి:** పట్టణంలో వివిధ పురవీధుల్లో జిల్లా సంక్షేమ అధికారి విజేత ఆదేశాల మేరకు ఓటు వినియోగంపై అవగాహన ర్యాలీ మహిళ అభివృద్ధి, ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ ర్యాలీని ఉద్దేశించి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి నవ్య శ్రీ మాట్లాడుతూ వికలాంగులు వృద్ధులతో పాటు, నపుంసకపులు, సెక్స్ వర్కర్స్, వంటి పౌరులు సమాజంలో సిగ్గు న్యూన్యతతో ఓటు హక్కు ఉన్నప్పటికీ వారు వినియోగించుకోవడం లేదని ఓటు అనేది ప్రతి ఒక్క పౌరులు వినియోగించుకోవాలని ఓటు అనేది సమాజ అభివృద్ధికి దోహదపడుతుందనిఅందుకే ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని తమకు నచ్చిన అభ్యర్థిని ఓటు ద్వారా గెలిపించే బాధ్యత మీ పైన ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో తాసిల్దార్ టి శ్రీనివాసరావు, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి నవ్య శ్రీ, సూపర్వైజర్స్ సావిత్రి , మనీ సహన, ఆర్ ఐ నరసింహారావు, బిక్కు లాల్, దివ్యాంగులు వృత్తులు ఐసిడిఎస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మండలానికి చేరుకున్న సాగర్ జలాలు

**మోతె, విశాలభారతి**: మండల పరిధిలోని పలు గ్రామాలకు త్రాగు నీటి సమస్యను నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టి ప్రజల దాహార్తిని తీర్చేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో పాలేర్ జలాశయంలోకి నీటిని వదలడంతో మండల పరిధిలోని తుమ్మగూడెం, నేరడ వాయి, ఉర్లుగొండ, అన్నారి గూడెం, నరసింహపురం, రావికుంట తండా, రంగాపురం తండా, గొల్లగూడెం, బోడ బండ్ల గూడెం, గ్రామాల శివారు మొదలుకోని మండలంలోని పలు గ్రామాల ప్రజల దాహార్తిని తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి నల్లగొండ జిల్లా ఖమ్మం జిల్లాలో మంచినీటి సమస్య తీర్చేందుకు ఎడమ కాలువ నుండి 26 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com





# ఏడుగురు పేకాటరాయుల్లు అరెస్ట్

■ ఎస్ఐ జన్ను ఆరోగ్యం

**సైదాపూర్, విశాల భారతి:** మండలంలోని సోమారం గ్రామ శివారులో ఏడుగురు పేకటరాయలను అరెస్ట్ చేసినట్లు సైదాపూర్ ఎస్సై జన్ను ఆరోగ్యం తెలిపారు. మధ్యాహ్నం సమయంలో బయట ప్రదేశంలో చెట్ల కింద డబ్బును పణంగా పెట్టి, జూదము ఆడుతున్న 7 గురు వ్యక్తులలో నలుగురిని అరెస్టు చేశామని ముగ్గురు పరార్ లో ఉన్నట్లు ఎస్సై తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో సందుపట్ల రాజిరెడ్డి,మాడ శ్రీకాంత్ రెడ్డి, బండి రమేష్, కొట్టే శ్రీకాంత్ రెడ్డి పెసరి తిరుపతి, మల్లేష్ వద్ద నుండి రూ.3100 స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు.వీరందరిదీ వెన్నంపల్లి గ్రామం కావడం విశేషం. పోలీస్ బృందాన్ని ఎస్ఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మల్లా రెడ్డి, కానిస్టేబుల్ ఆంజనేయులు, హోంగార్డ్ రవి, పాల్గొన్నారు.





# ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం

**కల్వకుర్తి, విశాల భారతి:** ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. 18వ లోక్ సభ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎన్నికలు నిర్వహణలో అవలంబించాల్సిన విధివిధానాలు, పోస్టల్ బ్యాలెట్ వినియోగం తదితర అంశాలపై దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ గురువారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులు బాధ్యతలపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ పోలింగ్ అధికారులకు ముఖ్యంగా ఈవీఎం యంత్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, మాక్ పోల్ నిర్వహణ, ఈవిఎం యంత్రాల పని తీరు, బాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్ల కనెక్షన్లు, వాటి పని తీరు, మరమ్మత్తు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై పిఓలు, ఎపిఓలు అవగాహన కోసం హ్యాండ్ బుక్ (కరదీపిక) అందచేస్తున్నామని క్షుణ్ణంగా ప్రతి అంశాన్ని చదవాలని పేర్కొన్నారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ట్రైనింగ్ అండ్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్ గోపాల్ జిల్లా ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బిజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధిగా సతీష్

**నల్లగొండ, విశాలభారతి**: బిజెపి యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా కంబాల పల్లి సతీష్ ఎన్నికయ్యారు. గతంలో 2008 నుండి విద్యార్థి పరిషత్ విభాగంలో పనిచేస్తూ నార్కట్పల్లి డివిజన్ అధ్యక్షులు గా 2013లో ఓయూ జాక్ రాష్ట్ర కన్వీనర్ గా అధ్యక్షులు గా పనిచేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గా అవకాశం కల్పించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు యాదవ్, బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ళ మహేందర్, నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి,లంకాల దీపక్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతున్నానని, నాపై నమ్మకం ఉంచి ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని తెలిపారు.



# జీవ ధ్వజ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే

**వనపర్తి, విశాల భారతి:** వనపర్తి మండలం చిట్యాల గ్రామంలో శ్రీ విగ్నేశ్వర, నర్మదే శ్వర, నాభిశీలా, బొడ్రాయి ఆదిత్యాది, నవగ్రహ, నంది , జీవద్వజ ప్రతిష్ట మహోత్సవాలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యేకు పూజారులు స్వాగతం పలికి ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలే కాకుండా రాష్ట్ర ప్రజలు కూడా సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆలయ కమిటీ సభ్యులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్కాకుల సతీష్, పట్టణాధ్యక్షుడు చీర్ల విజయ్ చందర్, సోషల్ మీడియా కన్వీనర్ డి . వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అద్దంకి దయాకర్ జన్మదిన వేడుకలు

**సూర్యాపేట, విశాలభారతి:** రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకులు, జనం మెచ్చిన నేత, ప్రజల కోసం నిత్యం తపించే నాయకులు, జన హృదయ నేత అద్దంకి దయాకర్ జన్మదిన వేడుకలు ఆత్మకూరు ఎస్ మండలం నెమ్మికల్ లో ఓ ఫంక్షన్ హాల్లో జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నాయకులు పిండిగ విజయ్ నేతృత్వంలో కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు గజమాలతో సత్కరించి కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి గురువారం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని నాయకులుగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కొరకు ఎంతో కృషి చేశాడని తెలిపారు. భగవంతుడు ఆయుర్ ఆరోగ్యాలు ప్రసాదించాలని భవిష్యత్తులో ఉన్నతమైన రాజకీయ పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అక్కినపల్లి రమేష్, ఆలకుంట్ల కృష్ణ, చిరంజీవి, నిద్ర సంపత్ నాయుడు, కుమార్, అశోక్, పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# నల్లగొండ, సూర్యాపేట జిల్లా చెరువులు నింపాలి

■ సిపిఐ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

**నేరేడుచర్ల ,విశాలభారతి:** సాగర్ ఆయకట్టు కింద ఉన్న నల్లగొండ మరియు సూర్యపేట జిల్లాలోని చెరువులను కూడా తాగునీటి అవసరాలకు నింపాలని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యుడు బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు, జిల్లా మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు

గురువారం నాడు ఆయన నేరేడుచర్లలో సిపిఐ ముఖ్య నాయకులతో కలిసి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో గత నెలలో కూడా తాగునీటి అవసరాల కోసం సాగర్ నుండి నీరు విడుదల చేసి ఖమ్మం జిల్లాలోని పాలేరు చెరువును మాత్రమే నింపారని, మళ్లీ ఇప్పుడు నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి రోజుకు 5000 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తూ పాలేరు చెరువుకే నీరు తరలిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలోని ఏ ఒక్క చెరువును నింపకపోతే భూగర్భ జలాలు ఎలా పెరుగుతాయని ఏప్రిల్,మే నెలల్లో మనుషులకు మరియు పశుపక్షాదులకు తాగునీరు ఎలా అని ఆయన ప్రశ్నించారు.

నేరేడుచర్లలోని సోమవారం చెరువు నింపితే అక్కడ నుంచి కల్లూరు కు కల్లూరు నుంచి పెంచికల్ దిన్న కు అక్కడి నుంచి చింతకుంట్ల మరియు చిల్లపల్లి చెరువులను అలుగుల ద్వారా నింప వచ్చనిఈ ప్రాంతంలోని గొలుసు కట్టు చెరువులన్నీ నింపవచ్చని తద్వారా కొంతమేరకైనా తాగునీటి లభ్యత ఏర్పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కల్లూరు చెరువు నింపి చెరువు కట్టకు మేజర్ ఏర్పాటు చేస్తే రెండు రోజుల్లోనే ఈ చెర్లన్నీ నిండిపోతాయని ఇలాంటి కరువు నీటికి కటకట అయినప్పుడు ఆ మేజర్ ఉపయోగపడుతుందని తక్షణమే చెరువు కట్టకు మేజర్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. సాగరు నుంచి తాగునీరు విడుదల చేస్తారని ప్రభుత్వం ప్రకటించగానే ఈ ప్రాంత ప్రజలు ఎంతో సంతోషించారని కానీ సూర్యాపేట జిల్లా దాటి 100 కిలోమీటర్ల ఆవల ఉన్న పాలేరు చెరువు నింపడంకోసం ఇక్కడ పోలీసు పహారా పెట్టి మరీ దౌర్జన్యంగా నీళ్ళను తరలించకపోతుంటే ఇక్కడి ప్రజల కడుపులు మండిపోతున్నాయని ఇప్పటికైనా ఈ జిల్లా శాసనసభ్యులు జోక్యం చేసుకొని ప్రభుత్వాన్ని ఒప్పించి ఈ ప్రాంత చెరువులను నింపాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు ఉదరవెంకన్న ఏఐఎస్ఎఫ్ నాయకులు కొమ్రరాజు వెంకట్, సిపిఐ నాయకులు బెల్లంకొండ గోవిందు గౌడ్ ఉన్నారు

# వడదెబ్బకు గురికాకుండ జాగ్రత్తలు తీసుకోవాలి

■ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి



**కల్వకుర్తి, విశాల భారతి:** జిల్లాలో ఎండ తీవ్రత క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో వడ దెబ్బకు గురికాకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నాగర్ కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.కె. సుధాకర్ లాల్ గారు కోరారు. తీవ్రమైన ఎండ, వేడి గాలులు వీచినప్పుడు ప్రజలు వడదెబ్బకు గురి అయ్యే అవకాశం ఉందని, అందుకుగాను ముందు జాగ్రత్తలు పాటిస్తూ.. తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎండలో తిరిగినప్పుడు నీరు, ద్రావణాలు తప్పని సరిగ్గా ఎక్కువగా తీసుకోవాలని, ఉప్పు కలిపిన మజ్జీన,ఉప్పు కలిపిన గ్లూకోజ్ ని తప్పని సరిగ్గా తీసుకోవాలని తెలిపారు. వడదెబ్బకు గురిఅయిన వ్యక్తిని ఫ్యాను క్రింద పడుకోబెట్టాలని, దుస్తులను వదులుచేసి, శరీరానికి గాలి తగిలేటట్లు చూడాలన్నారు. జిల్లాలోని ప్రజల అవగహన కోసం జిల్లాలోనీ అన్ని ప్రాథమిక అరోగ్య కేంద్రాల పరిధిలోని తహాశీల్దార్ ఆఫీస్ లల్లో, అన్ని మండల పరిషత్ ఆఫీసులలో, పోలీస్ స్టేషన్లో, గ్రామ పంచాయతిలల్లో ఓ. అర్. ఎస్. కార్నర్ లను ఏర్పాటు చేసామని ఆయన తెలిపారు.

# ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం



**తొర్రూర్, విశాలభారతి:** ఈ నెలలో జరిగే మహనీయుల జయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా ఊరువాడ గ్రామ గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి విగ్రహాల ప్రతిష్టాపన కమిటీ కో కన్వీనర్ రాయిశెట్టి ఉపేందర్ మాదిగ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళిత పులి మాదిగల ముద్దుబిడ్డ సంఘసంస్కర్త స్వాతంత్ర సమరయోధుడు భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఏప్రిల్ 5 ఏప్రిల్ 12 మహాత్మ జ్యోతిరావు పూలే ఏప్రిల్ 14 విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని విగ్రహాల ప్రతిష్టాపన కమిటీ కోకన్వీనర్ రాయి శెట్టి ఉపేందర్ మాదిగ అణగారిన వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు. మేధావులు ఉద్యోగులు విద్యార్థులు సామాజిక కార్యకర్తలు దళిత బహుజన అంబేద్కర్ సంఘాల నాయకులు మాదిగ సంఘాల, దళిత బహుజన నాయకులు, కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు



# ధాన్యం కొనుగోలను కేంద్రాలు ప్రారంభించిన ఆర్డీవో

**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని పిఎసిఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ఏఎంసీ చౌటుప్పల్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఆర్డీవో శేఖర్ రెడ్డి ఎస్ లింగోటంలో ప్రారంభించారు. రైతులు తమ ధాన్యాన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే అన్ని ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ 2203 రూ, బి గ్రేడ్ 2183 రూపాయలు పొందాలని తెలియజేశారు. రైతులు తమ ధాన్య రాశులలో తాలు, మట్టిపెడ్డలు, రాళ్లు, రంగు మారిన ధాన్యం లేకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఎండలు బాగా విపరీతంగా ఉన్నందున రైతులు అమాలీలు కొనుగోలు సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పిఎసిఎస్ ఆధ్వర్యంలో 14 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఎస్. హరికృష్ణ,మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం.నాగరాజు, మార్కెట్ సెక్రటరీ వి.రవీందర్ రెడ్డి, సిసి బ్యాంక్ మేనేజర్ వి.రజిత, కార్యదర్శి వై.రమేష్, మార్కెట్ సిబ్బంది ఎల్లయ్య,రాములు పాల్గొన్నారు.



# వివాహ వేడుకలో పాల్గొన్న నాయకులు

**చిట్యాల, విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్యాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేష్ కుమారుడు కాటం హరీష్ వివాహ వేడుక జనగామ జిల్లా కేంద్రం సాయిరాం కన్వెన్షన్ హాల్ లో జరిగింది. ఈ వివాహ వేడుకలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తెల్సురీ సైదులు, నూతి వెంకటేశం, సాగర్ల నాగరాజు, ఆవుల శ్రీను, జక్కలి శ్రీకాంత్ లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# పట్టాలు ఇచ్చేంతవరకు పోరాటం ఆపేదిలేదు

**నేరేడుచర్ల ,విశాలభారతి**: గత ఐదు సంవత్సరాల నుండి నేరేడుచర్ల లో సర్వేనెంబర్ 243,244 ప్రభుత్వ భూములో గుడిసెలేసుకొని జీవిస్తున్న పేదలకు పట్టాలిచ్చేంత వరకు మా పోరాటం ఆపేది లేదని తెలిపారు. ఈ సందర్భంగా వారు నేరడిచర్ల ఎమ్మార్వో ఆఫీస్ లో పేదల వద్దకు వచ్చి మాట్లాడుతూ పేదలకు పట్టాలు ఇచ్చేంతవరకు మా పార్టీ అండగా నిలబడుతుందని అన్నారు గత ఐదు సంవత్సరాల క్రితం ఇదే భూమిని రియల్ ఎస్టేట్ వారు, వివిధ రాజకీయ నాయకులు ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకోవాలని చూస్తుంటే ఆ కుట్రలను పసిగట్టి పేదలందరూ కలిసి అదే ప్రభుత్వ భూములో గుడిసెలు వేసుకొని జీవిస్తుంటే రెవెన్యూ వారు పోలీసు వారు అనేక అక్రమ కేసులు పెట్టి పేదల్ని జైలుకు పంపి గుడిసెలు తీసేశారు ఇదే విషయమై గత ఎమ్మెల్యే సైదిరెడ్డి మాజీ ఎంపీ ప్రస్తుత నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి గారు మరియు కలెక్టర్ తదితర ఆఫీసర్ ను కలిసి అనేకమార్లు తెలియజేసెస్తే ఈరోజు వరకు ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. తిరిగి అదే భూమిలో పేదలందరూ గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారు కావున కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి పేదవాడికి 126 గజాల స్థలానికి పట్టాలు ఇచ్చి శాశ్వత ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు అందజేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల మా పార్టీ ఆధ్వర్యంలో పేదలకు పట్టాలు ఇచ్చేంతవరకు పోరాటం ఆపేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పి ఓ డబ్ల్యు రాష్ట్ర కమిటీ సభ్యులు లలిత తదితరులు పాల్గొన్నారు



# హాస్టల్ వార్డెన్లపై చర్యలు తీసుకోవాలి

■ హాస్టల్లను నిరంతరం పర్యవేక్షించాలి
■ ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు

**మహబూబాబాద్, విశాలభారతి**: విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బిసి హస్టల్ వార్డెన్ల పైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బిసి సంక్షేమ శాఖ అధికారి స్వామి కి వినతి పత్రం అందజేసినారు. మధు మాట్లాడుతూ.. వార్డెన్లు సమయపాలన పాటించకుండా తమ ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. తమ ఇష్టమెచ్చిన సమయంలో హాజరు అవుతూ,కొన్ని సందర్భాలలో హాజరు కాకున్న అంటడెన్స్ వేసుకుంటున్నారని అన్నారు. చాలా మంది వార్డెన్లు దూర ప్రాంతాల నుండి వస్తూ వెళ్తున్నారు. తప్ప స్థానికంగా ఉండడం లేదు అన్నారు. అలగే హస్టలలో నిరంతరం తనిఖీలు నిర్వహించాని కోరారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా, వార్డెన్లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గందసిరి జ్యోతి బసు, నాయకులు గుండ్ల రాకేష్, వరుణ్, వినయ్ పాల్గొన్నారు.

# పాఠశాలకు టీవీ బహుకరణ



**నేరేడుచర్ల, విశాలభారతి:** మండల దర్శించర్ల ప్రాథమిక పాఠశాలకు టీవీ బహూకరణ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కట్టా మాధవి అధ్యక్షతన కీర్తిశేషులు గుంటిపల్లి సూర్యనారాయణ గారి స్మారకార్థం వారి కూతుళ్ళైన జి రమాదేవి జి కవిత 12000 రూపాయల ఖరీదైన టీవీని ముఖ్య అతిథి మండల విద్యాధికారి శ్రీ చ త్రు నాయక్ గారి చేతుల మీదుగా దాత కవిత గారు ప్రధానోపాధ్యాయులు కట్టా మాధవి గారికి అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మాట్లాడుతూ సూర్యనారాయణ స్మారకార్థం వారి కూతుర్లను అభినందించారు.

# కిసాన్ మోర్చా మండల అధ్యక్షులుగా అమరేందర్ రెడ్డి



**చౌటుప్పల్, విశాలభారతి**: పట్టణ కేంద్రంలోని స్థానిక బిజెపి పార్టీ ఆఫీసులో యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్ గారి ఆధ్వర్యంలో బిజెపి కిసాన్ మోర్చా మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షునిగా మునగాల అమరేందర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శి నాతి సురేష్ గౌడ్, ఉపాధ్యక్షులు సుర్కంటి మోహన్ రెడ్డి, కార్యదర్శిగా పర్నె రామచంద్ర రెడ్డి, కోశాధికారి రేఖ పాపయ్య, కార్యవర్గ సభ్యులు గా బద్దం రాజుగా నియమితులయ్యారు. కార్యక్రమంలో బిజెపి చౌటుప్పల్ మండలాల శాఖ అధ్యక్షులు చినకాని మల్లేష్ యాదవ్ మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily
శుక్రవారం, 05.04. 2023
హైదరాబాద్


# ఎమ్మార్వో ఆఫీస్ ముందు విద్యార్థి నిరసన

- **అడిషనల్ కలెక్టర్ ఆదేశాలు కూడా బేఖాతర్ చేస్తున్న రెవిన్యూ సిబ్బంది**



**బెల్లంపల్లి, విశాల భారతి:**పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల ధృవీకరణ పత్రాల కోసం స్థానిక ఎమ్మార్వో కార్యాలయములో సిబ్బంది చుక్కలు చూపిస్తున్నారు. బెల్లంపల్లి ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. పలుకుబడి, డబ్బులు ఇచ్చిన వారికే ముందుగా సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారు. బెల్లంపల్లి అశోక్ నగర్ కు చెందిన ప్రథమ్ పాండే కష్టపడి చదివి ఇంటర్ తెలంగాణా సోషల్ వెల్ఫేర్ (సీఓఐ) కాలేజీలో అర్హత రాత పరీక్ష రాసి సీటు సాధించాడు. దీంతో బెల్లంపల్లి ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ కులం, ఆదాయం, నివాసం ధృవీకరణ పత్రాల కోసం గత నాలుగు రోజుల నుండి తిరుగుతున్న పట్టించుకోవ డంలేదని ఇట్టి విషయం ఆర్డీవో హరికృష్ణకు అడిషనల్ కలెక్టర్ రాహుల్ దృష్టికి తీసుకెళ్ళడమైనదని అయిన సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, కంప్యూటర్ ఆపరేటర్ సాయి జాప్యం చేస్తున్నారన్నారు. బుధవారం సర్టిఫికెట్లు కాలేజీలో సమర్పించాల్సి ఉండగా సర్టిఫికెట్లు కాకపోవడంతో ఈనెల 6వ తేదీ వరకు అనుమతి తీసుకోవడమైనదని తెలిపారు. స్థానిక అధికారులు సరిగా స్పందించడం లేదని తాను కష్టపడి చదివినప్పటికీ కూడా సమయానికి ధృవీకరణ పత్రాలు సమర్పించకపోతే తన సీటు పోతుందని తన సీటు వేరే ఒకరికి అలాట్మెంట్ చేస్తారని అలా జరిగితే తన ఆత్మ హత్యే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఏ ఒక్క విద్యార్థికి ఇలాంటి పరిస్థితి ఎదురు కాకుండా చూడాలని కోరారు.

# రాష్ట్రాభివృద్ధి బిజెపితోనే సాధ్యం

- **బీజేపీ నాయకులు**



**మందమర్రి టౌన్, విశాల భారతి:**రాష్ట్రాభివృద్ధి బిజెపితోనే సాధ్యమని చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ అక్కల రమేష్, పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామిలు అన్నారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన 30 మంది మహిళలు బిజెపి పార్టీలో చేరారు. చెన్నూర్ అసెంబ్లీ కన్వీనర్ అక్కల రమేష్, పట్టణ సీనియర్ నాయకులు డివి దీక్షితులు, పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి లు వారికి పార్టీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పార్టీ మహిళలకు పెద్దపీట వేసిందని, రాబోయే రోజుల్లో దేశంలో కాక ప్రపంచంలో దేశ మహిళలు బలమైన నారీ శక్తిగా రూపొందుతారని తెలిపారు. అనంతరం పట్టణంలోని 19, 21, 22 పోలింగ్ బూత్ కమిటీలను ఎన్నుకున్నారు.19వ పోలింగ్ బూత్ అధ్యక్షురాలుగా జువ్వాజి రాజ్యలక్ష్మి, 21వ పోలింగ్ అధ్యక్షురాలిగా పోతునూరి లలిత, ప్రధాన కార్యదర్శి విలాసాగిరి లక్ష్మి, ఉపాధ్యక్షురాలుగా నడిమెట్ల రాజమ్మ, కార్యదర్శులుగా మానస, సలీమా, రాణి, ఇప్పట్ల లక్ష్మణ్, నడిమెట్ల పోశం, విలాసాగిరి కొమురయ్య, 22వ పోలింగ్ బూత్ అధ్యక్షురాలిగా గోమాస గంగ, ప్రధాన కార్యదర్శి స్రవంతి, ఉపాధ్యక్షురాలుగా కమల, కార్యదర్శులుగా సరిత, అనిత, శృతి, విజయ, శక్తి కేంద్ర ఇంచార్జ్ గా పోతులూరి రాజేందర్ లను నియమించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు తుపాకుల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శులు ముల్మూరి రమేష్, పిట్ట రాజమౌళి, సీనియర్ నాయకులు రాంటెంకి దుర్గరాజు, జువ్వాజి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




# ఎదురెదురుగా ఢీ కొన్న రెండు కార్లు

**దేవరుప్పుల, విశాలభారతి:** సింగరాజు పల్లి టోల్ గేట్ సమీపంలో రెండు కార్లు ఎదురెదురుగా వస్తూ ఢీ కున్నాయి. కార్లలో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. కొందరికి తీవ్ర గాయాలు కాగా అంబులెన్స్ లో జిల్లా ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




# ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది

**వనపర్తి, విశాల భారతి:**ప్రజాస్వామ్యయుత ప్రభుత్వం రావాలంటే ఓటు అనే వజ్రాయుధాన్ని ప్రతి ఒక్క ఓటరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మహిళా సాధికారత మిషన్ కోఆర్డినేటర్ ఎస్. భాస్కర్ సూచించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం అంకూరు గ్రామంలోని ఉపాధి హామీ కూలీల దగ్గర స్వీప్ కార్యక్రమం నిర్వహించి ఓటు ప్రాధాన్యతను వివరించారు. ఎలక్షన్ నోడల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారిక కేంద్రం వారు లోక్ సభ సాధారణ ఎన్నికల్లో భాగంగా అంకుర్ గ్రామంలోని ఉపాధి హామీ పథకం లో పని చేస్తున్న వారికి అవగాహన చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్ మాట్లాడుతూ ఓటు హక్కు లేని వారు నమోదు చేసుకోవాలని.. 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు నమోదు చేయించి ఓటు వేసే విధంగా చూడాలన్నారు. అందరూ కూడా ఓటు హక్కును ఉపయోగించుకోవాలని చెప్పారు. అనంతరం ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారిక కేంద్రం నుండి డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ ఎస్ భాస్కర్, జెండర్ స్పెషలిస్టులు, శ్రీవాణి, సలోమి, మరియు ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ కార్మికులు పాల్గొనడం జరిగింది.



# కల్వర్టు పనులు ప్రారంభం


**సైదాపూర్, విశాల భారతి:**మండలంలోని సోమారం నుండి గెర్రపల్లి మీదుగా సైదాపూర్ ఎక్స్ రోడ్ వరకు కల్వర్టు వర్షాలకు ధ్వంసమైయ్యాయని కల్వర్టు పక్కనే రహదారి కోతకు గురైందని ఈ మరమ్మతు పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దంత సుధాకర్, సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్, కొబ్బరికాయ కొట్టి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో తాగునీటి సమస్య గాని ఎలాంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకువస్తే మేము మంత్రి దృష్టికి తీసుకుపోతమన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కార్యకర్తలు మంత్రి పున్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం అబ్బయ్య, పంతంగి రవీందర్, వీరగోని శంకర్, సదానందం, బిరయ్య, కిషన్ రావు, కొమురయ్య,రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.



# 5కే రన్ విజయవంతం చేయండి

**వనపర్తి, విశాల భారతి:**స్వీప్ యాక్టివిటిలో భాగంగా ఏప్రిల్ 6 న నిర్వహించే 5కె రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు లైన్ డిపార్ట్మెంట్ అధికారులు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో స్వీప్ నోడల్ అధికారి, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు, యువజన సర్వీసులు, విద్యా శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడం, బాధ్యతాయుతంగా ఓటు వేయడం పై ఓటర్లకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఎన్నికల కమిషన్ స్వీప్ యాక్టివిటీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఎక్కడైతే ఓటింగ్ శాతం తక్కువగా ఉంటుందో అక్కడ అవగాహన కార్యక్రమం ఎక్కువగా నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 6న ఉదయం 6.30 నుండి స్థానిక పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి బస్ డిపో గుండా బాలుర పాటశాల, గోపాల్ పెట్ రోడ్డు వరకు దాదాపు 800 మంది ఓటర్లలో 5 కే రన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో స్వీప్ నోడల్ అధికారి రామ మహేశ్వర రావు, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు, డి.ఆర్.డి. ఒ, మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ కెనాల్ నీటి విడుదలను కొనసాగించాలి



**బాల్కొండ, విశాల భారతి:** ముప్కాల్ మండలంలోని లక్ష్మీ కెనాల్ ఆయకట్టు కింద ఉన్న పంటలను బ్రతికించుకోవడానికి లక్ష్మీ కెనాల్ నీటి విడుదలను కొనసాగించాలని ఎస్సారెస్పీ ఎస్.ఈ,సీఈ అధికారులను మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా రైతుల కోరిక మేరకు రోజుకు 400 క్యూసెక్కుల చోప్పున చివరి తడిగా 10 రోజుల పాటు 0.3 టిఎంసి నీటిని విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏది ఏమైనా లక్ష్మీ కెనాల్ ద్వారా ఆఖరి తడి కోసం నీటి విడుదల కొనసాగించాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ధర్పల్లి, విశాల భారతి:**ధర్పల్లి మండలం దుబ్బాక గ్రామంలో ధర్పల్లి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఎఫ్.పి.ఓ అధ్యక్షులు జీర్ర మహిపాల్ యాదవ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్మెన్ జిర్రా మైపాల్ యాదవ్ మాట్లాడుతూ.. రైతులు ఎంతో కష్టపడి పండిస్తున్న పంటకు గిట్టుబాటు ధరలు పొందాలని సొసైటీ ఏర్పాటు చేసి దాని ఆధారంగా రైతులను ఏకతాటిపై నడిపిస్తూ ప్రతి రైతు లాభాల బాటలో నడవాలని రైతు పండించిన వరికి కనీస మద్దతు ధర వచ్చేలా చేశారు. ఇలాంటి కొనుగోలు కేంద్రాలను మండలంలో FPO అధ్వర్యంలో ఏర్పాటు చేసుకునేలాగా పై అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జీర్రా మహిపాల్ యాదవ్, సీఈవో సుజాత, కోశాధికారి నల్ల పెంటన్న, శేఖర్ రెడ్డి, కర్క చిన్న బాల్ రెడ్డి, లోకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకల్లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి, విశాల భారతి:**పట్టణములో జరిగిన పలు వివాహ,శుభ కార్యాలలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. రాజానగరం నక్క శ్రీను, జయశ్రీ వివాహానికి, వడ్డే మురళి కుమారుని, కొంకల నారాయణ కుమారుని వివాహాలకు హాజరైనారు. యెద్దుల కృష్ణయ్య కుమారుడు చెన్నయ్య కుమారుని వివాహాన్నికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, జిల్లా బిఆర్ఎస్ నాయకులు జాత్రునాయక్ తదితరులు ఉన్నారు.



# వివాహ వేడుకల్లో రూరల్ ఎమ్మెల్యే

**ధర్పల్లి, విశాల భారతి:**ధర్పల్లి మండలంకు చెందిన గడ్డం తిరుపతిరెడ్డి కూతురు వివాహం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే ఆర్.భూపతి రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో ఎమ్మెల్యేతో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్, గాదారి మనోహర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహాశివుని విగ్రహ ప్రతిష్ఠలో మాజీ మంత్రి

**వనపర్తి, విశాల భారతి::** వనపర్తి మండలం చిట్యాల గ్రామములో మహాశివుని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని చేపట్టారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి సహకరించిన వెంకట్రావు,చంద్రశేఖర్ రావు , సింగిల్ విండో ఛైర్మెన్ భానుప్రకాష్ రావు, జితేందర్, విష్ణు రావులను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అభినందించారు. ఆయన తన సతీమణి వాసంతితో కలిసి మహా శివాలయంలో పరమశివుని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమములో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సింగిరెడ్డి వాసంతి ఆలయ నిర్మాణ దాతలు చంద్రశేఖర్ జ్యోతి దంపతులకు, భానుప్రకాష్ లత దంపతులకు నూతన వస్త్రాలు ఇచ్చి సత్కరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు నిరంజన్ రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఆయన వెంట మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, చిట్యాల రాము బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన వేణు



**వనపర్తి, విశాల భారతి:**జిల్లా కేంద్రంలోని కమల్ నగర్ ప్రాంతంలో కాగితల రాజేష్, కాగితాల కవిత నూతన వధూవరులను కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి రాగి వేణు ఆశీర్వదించారు. నూతన వధూవరులకు కానుకలు సమర్పించి, కొత్త దాంపత్య జీవితంలో సుఖ సంతోషాలతో ఉంటూ, ఆదర్శ దంపతులుగా నిలవాలని ఆకాంక్షించారు. నిజ జీవితంలో పెళ్లి కీలకమైన ఘట్టమని, వధూవరులపై ఎల్లప్పుడూ ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు, తదితరులు ఉన్నారు.



# ఘనంగా ధ్వజస్తంభ పున ప్రతిష్ట

- **పెద్ద ఎత్తున మహాఅన్నదానం**

**కోహెడ, విశాల భారతి:**మొక్కిన మొక్కులు వెంటనే తీర్చే స్వామివారిగా ప్రసిద్ధిగాంచిన సిద్దిపేట జిల్లా కోహెడ మండలం మైసంపల్లి గ్రామ శివారులోని ఆది మల్లికార్జున స్వామి ఆలయంలో గురువారం ధ్వజస్తంభ పూన ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మల్లికార్జున స్వామి ఆలయంలో ఉదయం నుండి పత్యేక హోమం కార్యక్రమాలు,ధ్వజస్తంభ పున ప్రతిష్టను ఘనంగా నిర్వహించారు. ఈనెల 7, 8న మల్లికార్జున స్వామి పట్నాల కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు బండి కుమార్ కుటుంబ సభ్యులు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు ఇట్టబోయిన రమేష్, ఉపాధ్యక్షుడు ఎల్లబోయిన రాజు, కార్యదర్శి సిద్దుల మహేష్, కుల పెద్దమనిషి పోలేని బాలయ్య, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పాడి పరిశ్రమతో రైతులు ఆర్థిక అభివృద్ధి సాధించాలి

- **డెయిరీ భవనం ప్రారంభోత్సవం**

**కోహెడ, విశాల భారతి:**రైతులు వ్యవసాయానికి అనుబంధంగా పాడి పరిశ్రమను పెంపొందించుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని కరీంనగర్ డెయిరీ చైర్మన్ చెల్మెడ రాజేశ్వర్ రావు తెలిపారు. గురువారం సిద్దిపేట జిల్లా కోహెడ మండలం కచాపూర్ గ్రామంలో దాదాపు 6లక్షల రూపాయలతో నిర్మించిన పాల ఉత్పత్తిదారుల సంస్థ భవనమును చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల సంక్షేమే ధ్యేయంగా పలు పథకాలను అమలు చేస్తూ కరీంనగర్ డెయిరీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. పాల కేంద్రంలో ఎలాంటి మోసాలకు తావు ఇవ్వకుండా అంతా ఆన్లైన్ చేశామని చెప్పారు. కరీంనగర్ డెయిరీ తరపున ప్రోత్సాహం ఉంటుందని,పాల ఉత్పత్తిని మరింత పెంచేలా రైతులకు అవగాహన కల్పించాలని చైర్మన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోర్డు డైరెక్టర్ లు నారాయణరెడ్డి, మేనేజర్ కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పాల కేంద్రం అధ్యక్షుడు వీర్ల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



# బహిరంగ సభను విజయవంతం చేయండి

**ఎన్నికల కోఆర్డినేటర్ బత్తిని శ్రీనివాస్ గౌడ్**

**సైదాపూర్, విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తుక్కగూడలో జరగనున్న సమావేశానికి ప్రజలు అధిక సంఖ్యలో రావాలని ఎన్నికల కోఆర్డినేటర్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఈనెల 6వ తేదీన మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలు నియోజకవర్గ ఎన్నికల కోఆర్డినేటర్ గా నియామకమైన శ్రీనివాస్ గౌడ్ కు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంత సుధాకర్, సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్, రాఘవులు కొండల్ రెడ్డి, రాజు, ప్రవీణ్లక్ష్మణ్, పెద్ది తిరుపతి, యాదగిరి, కిషన్, వెంకటేశం, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily




# ఫ్యామిలీ స్టార్‌కు క్లీన్ యు సర్టిఫికెట్

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటించిన "ఫ్యామిలీ స్టార్" సినిమా మరికొద్ది గంటల్లో వరల్డ్ వైడ్ గా ప్రేక్షకుల ముందుకు గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ సినిమాకు సెన్సార్ నుంచి క్లీన్ యు సర్టిఫికెట్ దక్కింది. 2 గంటల 30 నిమిషాల నిడివితో సకుటుంబంగా ప్రేక్షకులంతా కలిసి చూసేలా ఫ్యామిలీ స్టార్ సినిమా ఉండబోతోంది. ఈ సినిమా ఘన విజయం సాధిస్తుందనే పాజిటివ్ వైబ్స్ అంతటా కనిపిస్తున్నాయి. ఫ్యామిలీ స్టార్ సినిమా కోసం అన్ని వర్గాల ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. "ఫ్యామిలీ స్టార్" సినిమాను ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మించారు. హోల్ సమ్ ఎంటర్ టైనర్ గా సక్సెస్ ఫుల్ డైరెక్టర్ పరశురామ్ పెట్ల రూపొందించారు. విజయ్ సరసన మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటించింది. ఈ చిత్రానికి క్రియేటివ్ ప్రొడ్యూసర్ గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. ఫ్యామిలీ స్టార్ సినిమా రేపు ఘనంగా తెలుగు, తమిళ భాషల్లో విడుదలవుతోంది.



# స్వయంభూలో జాయిన్ అయిన నభా నటేష్

'కార్తికేయ 2'తో దేశవ్యాప్తంగా పాపులారిటీ సంపాదించుకున్న నిఖిల్ నటిస్తున్న 'స్వయంభూ' ప్రస్తుతం దేశంలోని క్రేజీ ప్రాజెక్ట్‌లలో ఒకటి. లెజెండరీ యోధుడిగా నటిస్తున్న నిఖిల్ పాత్ర కోసం ఆయుధాలు, మార్షల్ ఆర్ట్స్ , గుర్రపు స్వారీలో ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్న 'స్వయంభూ' నిఖిల్ 20వ చిత్రం. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్‌పై భువన్ , శ్రీకర్ ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు. స్వయంభూ టాప్‌క్లాస్ టెక్నికల్, ప్రొడక్షన్ స్టాండర్డ్స్‌తో రూపొందుతోంది. ఈ చిత్రంలో సంయుక్త ఒక కథానాయికగా నటిస్తోంది. ఆమె తన పాత్ర కోసం శిక్షణ కూడా తీసుకుంది. మేకర్స్ ఈరోజు ఒక పెద్ద అప్‌డేట్‌తో వచ్చారు. చేతికి గాయమైన నభా నటేష్ మళ్లీ వర్క్ లో చేరారు. ఈ మాస్టర్‌పీస్‌లో ఒక మహిళా ప్రధాన పాత్రను పోషించడానికి ఆమె బోర్డులోకి వచ్చారు. మేకర్స్ ఆమె లుక్ ని రివిల్ చేశారు. నభా గాయం నుంచి కోలుకుని టీంలో చేరినట్లు వీడియోలో ప్రజెంట్ చేశారు. ఈ పాత్ర కోసం ఆమె ట్రాన్స్ ఫర్మేషన్ అద్భుతంగా వుంది. మేకర్స్ విడుదల చేసిన పోస్టర్‌లో, చీరలో నగలతో ఆమె యువరాణిలా కనిపిస్తోంది. నిఖిల్ కూడా వీడియోలో ఆమె లుక్ చూసి ఆశ్చర్యపోతున్నారు.



# మంజుమ్మల్ బాయ్స్' తెలుగులో కూడా బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అవుతుంది


**: మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాత నవీన్ యెర్నేని**

'మంజుమ్మల్ బాయ్స్'ను తెలుగు ప్రేక్షకులు కూడా గొప్పగా ఆదరిస్తారనే నమ్మకం వుంది. అందరూ థియేటర్స్ లో చూడండి. తప్పకుండా ఎంజాయ్ చేస్తారు: 'మంజుమ్మల్ బాయ్స్' టీం సౌబిన్ షాహిర్, గణపతి, ఖలీద్ రెహమాన్, శ్రీనాథ్ భాసి ప్రధాన పాత్రలలో చిదంబరం ఎస్ పొదువల్ దర్శకత్వం వహించిన మలయాళ సర్వైవల్ థ్రిల్లర్ 'మంజుమ్మల్ బాయ్స్' ఇండస్ట్రీ హిట్ అయ్యింది. మలయాళంలోనే 200 కోట్లకు పైగా గ్రాస్‌తో ఈ సంవత్సరం ఇండియాలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. పరవ ఫిలింస్ పతాకంపై బాబు షాహిర్, సౌబిన్ షాహిర్, షాన్ ఆంటోని నిర్మించిన ఈ చిత్రం తమిళంలో కూడా మంచి విజయం సాధించింది. పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ తెలుగు ప్రేక్షకులకు ముందు ఈ సర్వైవల్ థ్రిల్లర్‌ను తీసుకువస్తోంది. తెలుగు వెర్షన్‌ను నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి సమర్పిస్తున్నారు. ఏప్రిల్ 6న తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రీరిలిజ్ ఈవెంట్ ని నిర్వహించారు. నిర్మాతలు వివేక్ కూచిభొట్ల , శశిధర్ రెడ్డి, నవీన్ యెర్నేని, నిరంజన్ రెడ్డితో పాటు చిత్ర యూనిట్ సభ్యులంతా పాల్గొన్న ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది. నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ.. ఈ సినిమాని యుఎస్ లో చూశాను. ఎక్స్ ట్రార్డినరీ ఫిలిం. ఈ మధ్య కాలంలో చూసిన బెస్ట్ ఫిలిం. సినిమా యూనిట్ అందరికీ అభినందనలు. ఈ సినిమా ఇప్పటికే 200 కోట్లకు పైగా కలెక్ట్ చేసి బిగ్ హిట్ అయ్యింది. తెలుగు లో కూడా పెద్ద విజయాన్ని సాధిస్తుంది. తెలుగు ప్రేక్షకులందరు ఇష్టపడతారు. విజువల్స్, మ్యూజిక్ ఎక్స్ ట్రార్డినరీ. ఏప్రిల్ 6న సినిమా రిలీజ్ చేస్తున్నాం. తప్పకుండా థియేటర్స్ కి వచ్చి చూడండి. ప్రతి ఒక్కరూ ఎంజాయ్ చేస్తారు' అన్నారు. దర్శకుడు చిదంబరం మాట్లాడుతూ.. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలకు ధన్యవాదాలు. మాకు ఇంత గొప్పగా స్వాగతం పలికిన అందరికీ ధన్యవాదాలు. అందరూ ఏప్రిల్ 6న థియేటర్స్ కి వచ్చి 'మంజుమ్మల్ బాయ్స్' నమి చూడండి. మీ స్పందన కోసం ఎదురుచూస్తున్నాం'' అన్నారు.



# ఆ విషయంలో తగ్గేదేలే అంటున్న సాయి పల్లవి

దక్షిణాది కథానాయికల్లో సాయిపల్లవి పంథాయే వేరు. కథాంశాల ఎంపికలో కొత్తదనానికి, ప్రయోగాలకు పెద్దపీట వేస్తుంది. సాయిపల్లవి ఓ సినిమాకు ఒప్పకుందంటే అందులో ఏదో కొత్తదనం ఉందని ప్రేక్షకులు భావిస్తారు. దక్షిణాదిలో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ను సృష్టించుకున్న ఈ తమిళ సోయగం 'రామాయణం' చిత్రం ద్వారా బాలీవుడ్‌లోకి అరంగేట్రం చేస్తున్న విషయం తెలిసిందే. మంగళవారం ఈ సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ముంబయిలో వేసిన భారీ అయోధ్య సెట్‌లో త్వరలో షూటింగ్‌ను మొదలుపెట్టబోతున్నారు. జూలై నెలలో ఈ సినిమా సెట్స్‌లోకి సాయిపల్లవి అడుగుపెట్టబోతుందని తెలిసింది. ఈ సినిమాతో పాటు బాలీవుడ్‌లో అమీర్‌ఖాన్ తనయుడితో కలిసి ఓ సినిమా చేయబోతున్నది సాయిపల్లవి. హిందీలో ఒక్క సినిమా రిలీజ్ కాకముందే సాయిపల్లవి తిరుగులేని క్రేజ్‌ను సంపాదించుకుందని అంటున్నారు. కొందరు దర్శకనిర్మాతలు భారీ పారితోషికం ఆఫర్ చేస్తూ ఈ భామతో సినిమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నారట. అయితే కెరీర్‌లో ఏనాడు తాను రెమ్యునరేషన్ గురించి ఆలోచించలేదని, కథకే తొలి ప్రాధాన్యత అని చెబుతూ వారి ఆఫర్లను సున్నితంగా తిరస్కరిస్తున్నదట సాయిపల్లవి. కథల ఎంపికలో తాను కొన్ని ప్రమాణాలను పాటిస్తానని, ఆ విషయంలో మాత్రం రాజీపడేది లేదని తేల్చిచెబుతున్నదట ఈ అమ్మడు. ప్రస్తుతం సాయిపల్లవి తెలుగులో నాగచైతన్య సరసన 'తండేల్' చిత్రంలో నటిస్తున్నది.



# డైరెక్టర్ పరశురామ్ లేకుంటే "ఫ్యామిలీ స్టార్" లేదు

**: ప్రీ రిలీజ్ ఫంక్షన్ లో హీరో విజయ్ దేవరకొండ**

సినిమా అనేది డైరెక్టర్ విజన్ అని నమ్మే హీరో విజయ్ దేవరకొండ. అందుకే నిన్న జరిగిన ఫ్యామిలీ స్టార్ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో దర్శకుడు పరశురామ్ పై ప్రశంసలు కురిపించారు. పరశురామ్ లేకుంటే ఫ్యామిలీ స్టార్ సినిమా లేదని చెప్పారు విజయ్. దూలపల్లి మైసమ్మగూడలోని నరసింహారెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్ లో నిర్వహించిన ఈ ప్రీ రిలీజ్ వేడుకలకు పెద్ద సంఖ్యలో స్టూడెంట్స్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ - ఫ్యామిలీ స్టార్ నా కెరీర్ లో ఒక ఇంపార్టెంట్ మూవీ. పరశురామ్ నాకు ఈ కథ చెప్పినప్పుడు మా నాన్న గుర్తుకువచ్చాడు. ఈ సినిమాలో నా పర్ ఫార్మెన్స్ నెక్ట్ లెవెల్ అని పరశురామ్ అంటున్నాడు. కానీ నేను చేసిన పర్ ఫార్మెన్స్ కు మొత్తం క్రెడిట్ పరశురామ్ కే ఇవ్వాలి. ఈ సినిమాకు హార్ట్ అండ్ సోల్ పరశురామ్. ఆయన లేకుంటే ఫ్యామిలీస్టార్ సినిమానే లేదు. ఈ సినిమాకు ఎన్ని అవార్డ్స్ వచ్చినా ఆ క్రెడిట్ అంతా పరశురామ్ కే దక్కుతుంది. అన్నారు. పరశురామ్ తో కలిసి గీత గోవిందం అనే బ్లాక్ బస్టర్ మూవీ చేశారు విజయ్. ఇప్పుడు ఫ్యామిలీ స్టార్ మీద కూడా భారీ అంచనాలు ఉన్నాయి. ఈ నెల 5వ తేదీన వరల్డ్ వైడ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది ఫ్యామిలీ స్టార్.

# OTT లో క్రైమ్ కామెడీ థ్రిల్లర్ 'కిస్మత్'కి అద్భుత స్పందన




థియేటర్లలో ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందిన కామెడీ థ్రిల్లర్ "కిస్మత్" ... ఇప్పుడు OTT లోనూ అద్భుత ఆదరణ పొందుతోంది. ఈ సినిమాలో నరేష్ అగస్త్య, అభినవ్ గోమటం, విశ్వదేవ్ హీరోలుగా నటించారు. కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ పతాకంపై కిస్మత్ మూవీ నీ రాజు, భాను ప్రసాద్ రెడ్డి లు నిర్మించారు.ఇటీవల ఆహా, అమెజాన ప్రైమ్ ఓటీటీలో రిలీజైంది. క్రైమ్ కామెడీ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమాతో శ్రీనాథ్ బాదినేని దర్శకుడిగా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఇందులో అవసరాల శ్రీనివాస్ కీలక పాత్రను పోషించాడు. ఈ వేసవిలో ఓటీటీలో విడుదలయిన మంచి కామెడీ థ్రిల్లర్ గా ప్రేక్షకుల నుంచి ఆదరణ పొందుతోంది. ఈ ఏడాది ఫిబ్రవరి 2న థియేటర్లలో రిలీజైన ఈ మూవీ తెలుగు ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. అభినవ్ గోమటం, నరేష్ అగస్త్య కామెడీనీ బాగా ఎంజాయ్ చేశారు. కిస్మత్ రిలీజైన రోజు టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద ఎనిమిది సినిమాలు రిలీజ్ అయినా... కిస్మత్ మంచి ఆదరణ పొందింది. ఇప్పుడు అమెజాన్లో ఇండియా వైడ్ గా నెంబర్ 4గా ట్రెండ్ అవుతుంది. అలాగే అహా ఓ టి టి లో కూడా ప్రేక్షకుల్ని థ్రిల్ చేస్తోంది.

# 12న జీ 5లో విశ్వక్ సేన్ గామి..

## తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్

తెలుగువారికే కాదు అన్ని భాషల వారికి వైవిధ్యమైన కథలను అందించడంలో ముందు ఉంటుంది ఓటీటీ ప్లాట్ ఫామ్ ZEE5. ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను మరో కొత్త సినిమాతో పలకరించ టానికి సిద్ధమైంది. ఆ చిత్రమే 'గామి'. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ప్రధానపాత్రలో నటిం చారు. ఆయన ఇప్పటి వరకు చేసిన సినిమాలకు భిన్నంగా, వైవిధ్యమైన కథాంశంతో 'గామి' సినిమా తెరకెక్కింది. విధ్యాధర్ కాగిత దర్శక త్వంలో తెరకెక్కిన ఈ మూవీ మార్చి 8న థియేటర్స్‌లో విడుదలై సూపర్బ్ రెస్పాన్స్‌ను రాబట్టకుంది. ఈ సూపర్ హిట్ చిత్రాన్నిఉగాది సందర్భంగా జీ 5 ఏప్రిల్ 12 నుంచి తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ చేయనుండటం విశేషం. హరిద్వార్‌లో ఉండే అఘోరా శంకర్ (విశ్వక్ సేన్) వింత సమస్యతో బాధపడుతుంటాడు. అందుకనే అక్కడి నుంచి ఎక్కడికి వెళ్లడు. కానీ కొన్ని పరిస్థితుల కారణంగా శంకర్ తనున్న ప్రదేశాన్ని వీడి తన సమస్యకు పరిష్కారాన్ని వెతుక్కుంటూ కాశీకి వెళతాడు. అక్కడ తన సమస్యకు పరిష్కారం దొరికే చోటు హిమాలయాలు అని తెలుస్తుంది. అక్కడ 36 ఏళ్లకు అరుదుగా దొరికే మాలి పత్రాలు కోసం శంకర్ అన్వేషిస్తూ బయలుదేరుతాడు. అదే సమయంలో అతనికి డాక్టర్ జాహ్నవి పరిచయం అవుతుంది. ఈ ప్రయాణంలో శంకర్ మనసులో చిత్ర విచిత్రమైన ఆలోచనలు, కలలు వస్తుంటాయి. ఓ పల్లెటూరుల్లో ఉండే దేవదాసి ఉమ, ఓ ప్రయోగశాలలో చిక్కుకుని తప్పించుకోవాలనుకునే ఓ యువకుడు కనిపిస్తుంటారు. అసలు వాళ్లకు శంకర్‌కు ఉన్న సంబంధం ఏంటి? శంకర్ సమస్య ఏంటి? తన సమస్యకు శంకర్ పరిష్కారం కనుక్కున్నాడా? అనే విషయాలను దర్శకుడు తెరకెక్కించిన తీరు అభినందనీయం. నరేశ్ కుమార్, స్వీకర్ అగస్తి సంగీతం, బ్యాగ్రౌండ్ స్కోర్‌తో పాటు విశ్వనాథ్ రెడ్డి, ర్యాంపి నందిగాం సినిమాటోగ్రఫీ సినిమాను నెక్స్ట్ రేంజ్‌కు తీసుకెళ్లాయి. చక్కటి ఎమోషన్స్‌తో ఎప్పుడు ఏం జరుగుతుందా? అని ఆసక్తికరమైన కథనం, చక్కటి విజువల్స్ అన్ని ప్రేక్షకుడిని కట్టిపడేస్తాయి. ఇప్పుడు ఈ విజువల్, ఎమోషనల్ వండర్ జీ5 ద్వారా ఓటీటీ ప్రేక్షకులను అలరించటానికి ఏప్రిల్ 12న తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో సిద్ధమైంది.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.